మన క్రాంతి

KR TV

ఇది వాస్తవ పత్రిక...








Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 సంచిక 258 | బుధవారం 20 ఆగస్టు 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 వెల: 3 రూ/-


# అధిష్ఠానం ఆదేశిస్తే కేసీఆర్‌ను కలుస్తా

- తెలుగు బిడ్డకు ఉప రాష్ట్రపతి అవకాశం: ఇండియా కూటమికి ధన్యవాదాలు చెబిన సీఎం
- అధిష్టానం ఆదేశిస్తే కేసీఆర్‌ను కలుస్తాను ..కేసీఆర్ అపాయింట్మెంట్ ఇస్తారో లేదో తెలియదు
- బీసీ రిజర్వేషన్లపై సుప్రీం కోర్టు తీర్పు కోసం ఎదురు చూస్తున్నాం
- 2025 సెప్టెంబర్ 9న ఉప రాష్ట్రపతి ఎన్నికలు
- జస్టిస్ సుదర్శన్ రెడ్డికి పార్టీలకతీత మద్దతు కోరిన సీఎం రేవంత్ రెడ్డి
- 'తెలుగోడి సత్తా చూపించాల్సిన టైమొచ్చింది'.. చంద్రబాబు, కేసీఆర్, పవన్‌కు సీఎం రేవంత్ కీలక విజ్ఞప్తి



ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేసిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి రాజ్యాంగ పరిరక్షకుడు అని.. అందుకే ఇండియా కూటమి ఆయనను ఎంపిక చేసిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడం తెలంగాణ ప్రజలకు గర్వ కారణమన్నారు. తెలుగు బిడ్డ సుదర్శన్ రెడ్డిని ఉప రాష్ట్రపతిగా గెలిపించేందుకు పార్టీలకతీతంగా తెలుగు ఎంపీలు అందరూ మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. కేసీఆర్, చంద్రబాబు, జగన్, ఒవైసీ ఒకే మాటపై నిలబడి పార్టీలకతీతంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఉప రాష్ట్రపతి విషయం ఓటింగ్ విషయంలో కేసీఆర్‌ను కలిసేందుకు సిద్ధమన్నారు. అధిష్టానం ఆదేశిస్తే కేసీఆర్ ను కలుస్తానని.. ఇండియా కూటమి అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని ఆయనను కోరుతానన్నారు సీఎం రేవంత్. కానీ కేసీఆర్ నాకు అపాయింట్మెంట్ ఇస్తారో ఇవ్వరోనని.. ఆయన నా మొఖం చూడటానికి ఇష్టపడతారో లేదో తెల్వదని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు రేవంత్ రెడ్డి. జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి ఢిల్లీ వెళ్తానని చెప్పారు. తెలంగాణ వ్యక్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించినందుకు ఇండియా కూటమికి తెలంగాణ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.

## దానిపై ప్రభుత్వం సీరియస్ గా ఉంది.. త్వరలో అన్ని పరిష్కారం అవుతాయి..



ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గాంధీ ఆస్పత్రిని సందర్శించి పేషెంట్లు, అటెండెంట్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆస్పత్రిలో డ్రైనేజ్ సమస్య, ఎలక్ట్రిసిటీ, ఫైర్ సర్వీసులు, నర్సింగ్ విభాగంలో కొరతలు ఉన్నాయని గుర్తించామని తెలిపారు. మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు అన్నీ ఒకే ఫ్లోర్‌లో ఉండాలనే అభిప్రాయాలు కూడా వచ్చినట్లు పేర్కొన్నారు.

## అమరావతిపై మూకుమ్మడి దాడి



అమరావతి మునిగిపోయిందని దుష్ప్రచారం చేస్తున్నారు అని హోంమంత్రి అనిత మండిపడ్డారు. వర్షాకాలంలో గుంతల్లోకి నీళ్లు వస్తాయి అని కూడా తెలియదా అని ప్రశ్నించారు. వైసీపీ అనుబంధం మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. సచివాలయంలో మంగళవారం మీడియాతో మాట్లాడుతూ అమరావతిపై ముకుమ్మడిగా దాడి చేస్తున్నారని అన్నారు.

## ప్రతిపక్షాలు మాతో కలిసి రావాలి..

### ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు



ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఇప్పటికే సీపీ రాధాకృష్ణన్ పేరును ఇప్పటికే ఖరారు చేసింది. ఈ నేపథ్యంలోనే ఎన్నికల్లో గెలిచే బలం ఉన్నప్పటికీ.. భాగస్వామ్య పక్షాలతో పాటు ప్రతిపక్షాల మద్దతును కూడగట్టేందుకు బీజేపీ ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఈ నేపథ్యంలోనే మంగళవారం ఉదయం పార్లమెంటులోని బాలయోగి ఆడిటోరియంలో ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ భేటీకి ప్రధాని నరేంద్ర మోడీ తో పాటు కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, ఎన్డీఏ ఎంపీలు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌ను ప్రధాని మోడీతో పాటు, కేంద్ర మంత్రులు సన్మానించారు.

## ఇది మంచి పద్ధతి కాదు..

### బండి సంజయ్‌కి పీసీసీ చీఫ్ స్వీట్ వార్నింగ్



కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి , బండి సంజయ్ కి తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణకు రావాల్సిన యూరియా వాటాను తక్షణమే కేంద్రం నుంచి తీసుకొచ్చే బాధ్యత కిషన్ రెడ్డి, బండి సంజయ్‌దే అన్నారు. కాంగ్రెస్ మీద అక్కసుతోనే రాష్ట్రానికి రావాల్సిన వాటాను ఇవ్వట్లేదని కీలక ఆరోపణలు చేశారు. యూరియా కోసం ఇక్కడ రైతులు ఆందోళన చేస్తుంటే కిషన్ రెడ్డి ఢిల్లీలో నిద్రపోతున్నాడని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## రేవంత్‌రెడ్డి నిద్రలో కూడా కేసీఆర్‌నే కలవరిస్తున్నరు : శ్రీనివాస్ గౌడ్



సీఎం రేవంత్‌రెడ్డి నిద్రలో కూడా కేసీఆర్‌నే కలవరిస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత వీ శ్రీనివాస్ గౌడ్ ఎద్దేవా చేశారు. సోమవారం సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి వృత్తి కులాలకు ఏవైనా వరాలు ప్రకటిస్తారని అంతా ఆశించారని, పాపన్న గురించి కొన్ని మంచి మాటలు మాట్లాడతారని అనుకున్నామని, కానీ అలా జరగలేదని అన్నారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ ఎక్కడకు వెళ్లినా కేసీఆర్‌ను తిట్టడమే ఎజెండాగా పెట్టుకున్నారు. రాత్రి నిద్రలో కూడా సీఎం రేవంత్ కేసీఆర్‌నే కలవరిస్తున్నారు. ప్రతి దానికి కేసీఆర్ కారణం అనడం తప్ప రేవంత్ చేసిన మంచి పని ఏదీ లేదు. ఎన్నికల్లో గౌడ సోదరులకు కాంగ్రెస్ ఎన్నో హామీలు ఇచ్చింది. ఆ హామీల అమలు గురించి మాట్లాడకుండా రేవంత్ వేరే విషయాలు మాట్లాడుతున్నారు. ఎన్నికలప్పుడూ అబద్దాలే, ఇప్పుడూ అబద్దాలేనా..?' అని శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు.

## ముక్కు నేలకు రాసి సారీ చెప్పు ..

### సీఎం రేవంత్‌పై కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు



రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. సాగునీటి ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న సీఎం రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని గుడిబండ పెద్ద వాగుపై నిర్మించిన చెక్ డ్యామ్ కొట్టుకుపోయిన ఘటనపై కేటీఆర్ స్పందించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ తవ్వడం చేతకాదు.. సుంకిశాల రిటైనింగ్ వాల్ సరిగ్గా కట్టించే తెలివిలేదు.. చివరికి ఓ చెక్ డ్యామ్‌ను కూడా నిర్మించలేని కాంగ్రెస్ సన్నాసులు కాళేశ్వరం ప్రాజెక్టుపై బురద జల్లడం సిగ్గుచేటు అని కేటీఆర్ మండిపడ్డారు.

## విద్య, ఉద్యోగాల్లోనే రిజర్వేషన్లు.. రాజకీయాల్లో ఎందుకు..?

### : బీజేపీ చీఫ్ రామచంద్రరావు



వికారాబాద్ జిల్లా బీజేపీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. విద్య, ఉద్యోగాల్లో మాత్రమే రిజర్వేషన్లు ఉండాలని.. రాజకీయాల్లో అవసరం లేదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి లేదని... నిజంగా చిత్తశుద్ధి ఉంటే, బీసీల జాబితాలో ముస్లింలను ఎందుకు చేరుస్తున్నారని అన్నారు.

బీసీలకు ఇప్పటికే బీసీ–బీ, బీసీ–ఈ, ఈబీసీ కింద రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని... రిజర్వేషన్లు విద్య, ఉద్యోగాల్లో మాత్రమే ఉండాలని... రాజకీయాల్లో మాత్రం ఇది సరైన పద్ధతి కాదని అన్నారు రామచందర్ రావు. మతం ఆధారంగా రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని స్పష్టం చేశారు.

## నేటి మాట

మీపై ఎవ్వరికీ నమ్మకం లేకపోయినా ఫర్వాలేదు.. కానీ మీపై మీకున్న నమ్మకాన్ని పోగొట్టుకోకూడదు



- సెరెనా విలియమ్స్

## కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌పై హైకోర్టుకు కేసీఆర్

- జస్టిస్ ఘోష్ నివేదికను సవాల్ చేస్తూ రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేసిన కేసీఆర్, హరీష్‌రావు
- కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధిస్తోందన్న కేసీఆర్, హరీష్‌రావు
- ప్రభుత్వానికి ఏది కావాలో కమిషన్ నివేదిక ఆ రకంగా ఉందని ఆరోపణ
- కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని విజ్ఞప్తి.



## ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ జడ్జి..!



ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎవరూ ఊహించని పేరును కాంగ్రెస్ ప్రకటించింది. తెలంగాణకు చెందిన బి.సుదర్శన్‌రెడ్డి పేరును కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ప్రకటించారు. రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేని వ్యక్తిని కాంగ్రెస్ పోటీలోకి దింపింది. ఎన్డీఏ కూటమి తమిళనాడు వ్యక్తిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెటట్టగా.. ఇండియా కూటమి దక్షిణాదికి చెందిన తెలంగాణ వ్యక్తిని పోటీగా దింపింది. ఇప్పుడు రాధాకృష్ణన్–సుదర్శన్‌రెడ్డి మధ్య పోటీ నెలకొంది.

బి.సుదర్శన్‌రెడ్డి.. స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం. వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యను అభ్యసించారు. నాలుగేళ్ల పాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సేవలందించారు. ఇక రిటైర్మెంట్ తర్వాత గోవా లోకాయుక్త ఛైర్మన్‌గా పని చేశారు.

## కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌పై హైకోర్టుకు కేసీఆర్

కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌పై ఏర్పాటైన జస్టిస్ ఎల్.నరసింహ ఘోష్ కమిషన్ నివేదికను మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, మాజీ మంత్రి హరీష్‌రావు హైకోర్టులో సవాల్ చేశారు. ఇద్దరూ వేర్వేరు పిటిషన్లు దాఖలు చేసి కమిషన్ నివేదికను రద్దు చేయాలని, దానిపై అమలు చర్యలను నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. పిటిషన్లలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతో కమిషన్‌ను ఏర్పాటు చేసిందని, నివేదికలో వాస్తవాలను వక్రీకరించి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ముద్దాయిగా చూపించే ప్రయత్నం చేసిందని కేసీఆర్, హరీష్‌రావు ఆరోపించారు.

రాష్ట్ర ప్రభుత్వం కోరుకున్న విధంగానే కమిషన్ తుది నివేదిక ఇచ్చిందని, ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. కమిషన్ నివేదిక ఆధారంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకునే తదుపరి చర్యలను నిలిపివేయాలని, హైకోర్టు తక్షణం స్టే ఇవ్వాలని కేసీఆర్, హరీష్‌రావు తమ పిటిషన్లలో విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం, ఖర్చులు, సాంకేతిక లోపాలపై ఇప్పటికే రాజకీయ వివాదం కొనసాగుతోంది. జస్టిస్ ఘోష్ నేతృత్వంలోని కమిషన్ నివేదికలో అనేక అవకతవకలు జరిగాయని పేర్కొంది.

## నాకు పదవి లేకున్నా.. ఉన్నట్లే



తనకు పదవి లేకున్నా.. ఉన్నట్లేనని, వయోభారంతో విశ్రాంతి తీసుకుంటున్నానని, తన ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్న తన కుమారులతో కలిసి అభివృద్ధిలో భాగస్వాముడిని అవుతానని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి పేర్కొన్నారు. పెద్దవూర మండలం గర్నెకుంట, వెల్మగూడెం గ్రామాల్లో మాజీ సర్పంచ్ దాచిరెడ్డి మాధవరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు బిల్డర్స్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు డీవీఎన్ రెడ్డి(దాచిరెడ్డి వెంకట నర్సింహారెడ్డి) సోదరులు రూ.12లక్షల సొంత ఖర్చులతో నిర్మించిన ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌లను సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ.. సొంత నిధులతో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి గ్రామ పంచాయతీలకు అప్పగించడం హర్షణీయమన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి మాధవరెడ్డి చేసిన సేవలను కొనియాడారు. రెండేళ్లలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి తీరుతామని, ఇళ్లు రాలేదని ఎవరూ బాధపడవద్దని సూచించారు.

ఈ ప్రాంత అభివృద్ధిలో ప్రత్యేక శ్రద్ధచూపుతూ నాకంటే ఎక్కువ మన్ననలు పొందాలని ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డికి సూచించారు. వారంలో రెండు రోజులు మద్యం తాగడం బంద్ చేసి ఆ డబ్బులతో హెల్త్ ఇన్సూరెన్స్ చేసుకోవాలని తనతో పాటు డీవీఎన్‌రెడ్డి కూడా కొంత సహాయం చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు అబ్బిడి కృష్ణారెడ్డి, బిల్డర్స్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు డీవీఎన్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ధర్మారెడ్డి, బోయ నరేందర్‌రెడ్డి, వెంకటయ్య, రామలింగయ్య, నాగరాజు, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## అమరావతిపై మూకుమ్మడి దాడి

మొదటి పేజీ తరువాయి

అమరావతి మహిళలు ఐదేళ్లపాటు పోరాటం చేశారని గుర్తు చేశారు. అవస్త వాలను వాస్తవాలుగా నేడు కొందరు చిత్రీకరిస్తున్నారని ఆరోపించారు. వైసీపీ సొంత మీడియాలో విషయం చిమ్ముతున్నారని అన్నారు. తద్వారా ప్రజల్లో అభద్రతాభావం నింపుతున్నారని మండిపడ్డారు. అసత్య ప్రచారం చేసే వారిపై చర్య లు తీసుకుంటామన్నారు. ప్రజలు గుణపాఠం చెప్పిన వైసీపీ నేతల్లో మార్పు రాలేదని అన్నారు. వైసిపి దుష్ప్రచారం తిప్పికొట్టేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అమరావతిపై లేనిపోని రాతలు రాసే వారిపై కేసులు పెడతా మన్నారు. విజయవాడ మునిగిపోయిందని మరో మీడియా రాసిందన్నారు. ధైర్యం ఉంటే రాజకీయంగా రండి పోరాటం చేద్దాము అని సవాల్ విసిరారు. వారు పెట్టిన పోస్ట్ లపై రాజద్రోహం కేసులు పెట్టాలన్నారు. ప్రకాశం బ్యారేజీలో ఒక చిన్న గేటుకు చిన్న రిపేరు వస్తే రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. ప్రకాశం బ్యారేజ్ లో 69 గేట్లు బాగానే పనిచేస్తున్న అని తెలిపారు.

సొంత పేపర్లో రోజుకో నకిలీ వార్త రాస్తున్నారని ఆరోపించారు. వాస్తవాలు రాయండి మేము కచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. అమరావతి అభివృద్ధి చెందడానికి కొందరు ఓర్చుకోలేకపోతున్నారని ఆరోపించారు. ఆచయా పోస్టులపై ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. నిజా నిజాలు పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టంగా చెప్పారని అన్నారు. మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని సీఎం కోరారని తెలిపారు. సోషల్ మీడియా పోస్టులపై లీగల్ చర్యలు తీసుకుంటామన్నారు. అసాంఘిక శక్తులు రౌడీ ముఠాలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఇది వైసీపీ ప్రభుత్వం కాదు.. కూటమి ప్రభుత్వం అని తెలుసుకోవాలన్నారు. అసాంఘిక శక్తులను ఎలా అరికట్టాలో చంద్రబాబుకు బాగా తెలుసు అన్నారు. అసాంఘిక శక్తులు ఎక్కడున్నారో దర్యాప్తు చేస్తున్నామని వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. రౌడీ షీటర్ శ్రీకాంత్ విషయంలో ఎస్కార్ట్ సిబ్బందిపై చర్యలు ఉంటాయఃన్నారు. శ్రీకాంత్ పెరోల్? వెనక ఎవరు ఉన్నా చర్యలు తప్పకుండా హెచ్చరించారు. ఆ మహిళ వెనక ఎవరున్నారు అని ఆరా తీస్తున్నామని , వారందరిపై చర్యలు ఉంటాయని తెలిపారు. మాజీ సీఎం జగన్?కొందరిని పెంచి పోషించారని అనిత ఆరోపించారు.

## 'ఇది మంచి పద్ధతి కాదు'.. బండి సంజయ్‌కి పీసీసీ చీఫ్ స్వీట్ వార్నింగ్

కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి , బండి సంజయ్ కి తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణకు రావాల్సిన యూరియా వాటాను తక్షణమే కేంద్రం నుంచి తీసుకొచ్చే బాధ్యత కిషన్ రెడ్డి, బండి సంజయ్‌దే అన్నారు. కాంగ్రెస్ మీద అక్కసుతోనే రాష్ట్రానికి రావాల్సిన వాటాను ఇవ్వట్లేదని కీలక ఆరోపణలు చేశారు. యూరియా కోసం ఇక్కడ రైతులు ఆందోళన చేస్తుంటే కిషన్ రెడ్డి ఢిల్లీలో నిద్రపోతున్నాడని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రానికి లేఖ రాశారని గుర్తుచేశారు. బీజేపీ, బీఆర్ఎస్ లోపాయికార ఒప్పందంతోనే యూరియాను అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అబాసు పాలు చేయాలని బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కుట్రలు చేస్తున్నాయని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు.

## 'ముక్కు నేలకు రాసి సారీ చెప్పు'..
### సీఎం రేవంత్‌పై కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

మహబూబ్‌నగర్‌లోని అడ్డాకుల మండలం గుడిబండ పెద్ద వాగుపై కాంగ్రెస్ కాంట్రాక్టర్ నిర్మించిన చెక్ డ్యామ్ రెండు నెలల్లోనే ఎందుకు కొట్టుకుపోయిందో సీఎం రేవంత్ సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

నాసిరకం పనులు చేసి రైతుల పొలాలు, మోటర్ పైప్ లైన్లు, చివరికి ట్రాన్స్‌ఫార్మర్ కూడా కొట్టుకుపోయే దుస్థితికి కారణమైన ప్రతి ఒక్కరిపై సర్కారు చర్య తీసుకుని బాధితులను ఆదుకోవాలి. ప్రాజెక్టుల మాట దేవుడెరుగు చివరికి ఒక్క ఇటుక కూడా సరిగా పేర్చలేని ఈ దద్దమ్మ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సర్కారు ముక్కు నేలకు రాసి మరోసారి కాళేశ్వరం ప్రాజెక్టుపై నోరు పారేసుకోమని లెంపలేసుకోవాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## విద్య, ఉద్యోగాల్లోనే రిజర్వేషన్లు.. రాజకీయాల్లో ఎందుకు..? : బీజేపీ చీఫ్ రామచంద్రరావు

మొదటి పేజీ తరువాయి

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రం యూరియా ఇవ్వడం లేదు అని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని.. రైతుల ఇబ్బందులకు నిజమైన కారణం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనని అన్నారు.

మార్క్‌ఫెడ్ ద్వారా యూరియా సరఫరా సరిగ్గా జరగడం లేదని... ఎరువుల దుకాణాల్లో యూరియా దొరక్కపోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను కేంద్రంపై నెట్టడం సిగ్గుచేటని అన్నారు రామచందర్ రావు.రాబోయే రోజుల్లో ఏ శక్తి అడ్డొచ్చినా, తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమని అన్నారు.

బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వికారాబాద్ జిల్లా పేరును అనంతగిరి జిల్లాగా మారుస్తామని.. అనంతగిరి పర్యాటక కేంద్రంగా దక్షిణ ఊటీగా ప్రసిద్ధి చెందిందని, అనంత పద్మనాభస్వామి ఆశీర్వాదంతో రానున్న రోజుల్లో వికారాబాద్‌లో బీజేపీ మూడు అసెంబ్లీ స్థానాలు గెలుస్తుందని అన్నారు రామచందర్ రావు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీజేపీని గెలిపించేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు.

తెలంగాణలో ప్రజలు ఇప్పుడు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా బీజేపీని చూస్తున్నారని.. గత బీఆర్ఎస్,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండూ ఒకే తీరుగా పాలనలో వైఫల్యం చెందాయని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ దళితబంధు, రైతుబంధు అంటూ మాయమాటలు చెప్పి, సరిగ్గా అమలు చేయక మోసం చేసిందని... అందుకే ప్రజలు వారిని ఇంటికి పంపారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుభరోసా కింద ప్రతి రైతుకి 15 వేలు ఆర్థిక సాయం ఇస్తామని హామీ ఇచ్చింది కానీ.. వాస్తవానికి రెండు విడతల్లో కేవలం రూ.6 వేలు మాత్రమే ఇచ్చారని.. ఇది రైతులను మోసం చేయడమేనని అన్నారు.

వికారాబాద్‌లో రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా బీజేపీ గెలుపు ఖాయమని.. విద్యావంతులు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు అన్ని వర్గాల ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసాన్ని గుర్తించారని అన్నారు.రిటైర్డ్ ఎంప్లాయిస్ కు సక్రమంగా పెన్షన్ ఇవ్వడంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి కోసం ఇప్పటికే 12 లక్షల కోట్లను కేటాయించిందని.. తెలంగాణ అభివృద్ధి కోసం డబుల్ ఇంజిన్ సర్కారు అవసరమని అన్నారు.ప్రతి కార్యకర్త, నాయకుడు ప్రజల ఇళ్లకు వెళ్లి కేంద్రం చేస్తున్న అభివృద్ధి పనులు వివరించాలని అన్నారు రామచందర్ రావు.

## ప్రతిపక్షాలు మాతో కలిసి రావాలి..
### ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి



ఇక ఆంధ్రప్రదేశ్ నుంచి టీడీపీ తరఫున ఎన్డీఏ పార్లమెంట్ భేటీలో ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, రామ్మోహన్ నాయుడు పాల్గొని ఆయనను సన్మానించారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.

కాగా, ఉపరాష్ట్రపతి ఎన్నిక నామినేషన్ల స్వీకరణకు మరో రెండు రోజుల గడువు మాత్రమే ఉంది. ఈ నెల 22న వచ్చిన నామినేషన్ల పరిశీలించనున్నారు. 25న నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇవ్వనున్నారు. సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నికల పోలింగ్ నిర్వహించి అదే రోజుల ఫలితాన్ని వెల్లడించనున్నారు. ప్రస్తుతం రాజ్యసభ, లోక్‌సభలో 786 ఎంపీలు ఉన్నారు. ఎన్నికల్లో విజయం సాధించాలంటే 394 మ్యాజిక్ ఫిగర్ దాటాల్సి ఉంటుంది. ఉపరాష్ట్రపతి ఎన్నిక ఎకగ్రీవం కోసం రాజ్‌నాథ్ సింగ్ , ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేకు ఫోన్ చేసిన తరుణంలో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌తో పాటు ఇండియా కూటమి ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## దానిపై ప్రభుత్వం సీరియస్ గా ఉంది.. త్వరలో అన్ని పరిష్కారం అవుతాయి..



ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గాంధీ ఆస్పత్రిని సందర్శించి పేషెంట్లు, అటెండెంట్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆస్పత్రిలో డ్రైనేజ్ సమస్య, ఎలక్ట్రిసిటీ, ఫైర్ సర్వీసులు, నర్సింగ్ విభాగంలో కొరతలు ఉన్నాయని గుర్తించామని తెలిపారు. మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు అన్నీ ఒకే ఫ్లోర్‌లో ఉండాలనే అభిప్రాయాలు కూడా వచ్చినట్లు పేర్కొన్నారు.

రాష్ట్రంలో ఆస్పత్రుల సంఖ్య పెరిగినా, పరికరాలు సరిపోవడం లేదని, క్రిటికల్ కేసుల్లో స్టాఫ్ కొరత ఎక్కువగా ఉన్నందున దీనిపై ప్రభుత్వం దృష్టి సారించిందని మంత్రి వెల్లడించారు. పేషెంట్ అటెండెంట్ల కోసం ప్రత్యేకంగా అకామిడేషన్ ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నామని, సీఎస్ఆర్ కింద శాశ్వత నిర్మాణం చేపట్టే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

గాంధీ ఆస్పత్రిలో రెండు వేలకుపైగా బెడ్స్ ఉన్నందున వాటికి తగిన సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. పాత పరికరాలను తొలగించి, కొత్త పరికరాలతో భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఐవీఎఫ్ సెంటర్లలో నిబంధనలు అతిక్రమిస్తున్న కొన్ని క్లినిక్‌లపై చర్యలు ప్రారంభమయ్యాయని, కొన్నిటిని ఇప్పటికే మూసివేశామని వెల్లడించారు. అలాగే పెట్ల బురుజు, కొండాపూర్‌లో కొత్త ఐవీఎఫ్ సెంటర్ల ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఇప్పటికే కొన్ని చోట్ల పాజిటివ్ ఫలితాలు వచ్చాయని వివరించారు.హాస్టల్ నిర్మాణ పనులు కూడా కొనసాగుతున్నాయని, పరికరాల నిర్వహణ, స్టాఫ్ నియామకాలు వంటి అంశాలపై త్వరలోనే పూర్తి స్థాయి నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి దామోదర రాజనర్సింహ హామీ ఇచ్చారు. "ప్రభుత్వం ఈ సమస్యలను సీరియస్‌గా తీసుకుంటోందిద.. త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయి" అని ఆయన స్పష్టం చేశారు.

## అధిష్టానం ఆదేశిస్తే కేసీఆర్‌ను కలుస్తా

మొదటి పేజీ తరువాయి

విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై సుప్రీం కోర్టు తీర్పు కోసం వేచి చూస్తున్నామని అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు, ఆర్డినెన్స్ రాష్ట్రపతి దగ్గర పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం అసెంబ్లీలు ఆమోదించి పంపిన బిల్లులపై 90 రోజుల్లోగా క్లియర్ చేయాలని అన్నారు. కాగా, ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా తెలంగాణకు చెందిన జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ప్రకటించిన విషయం తెలిసిందే. ఇండియా కూటమి కంటే ముందే ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్‌ను బీజేపీ అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. 2025, సెప్టెంబర్ 9న ఉప రాష్ట్రపతి ఎన్నిక జరగనుంది.



## ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ జడ్జి..!

మొదటి పేజీ తరువాయి

సుదర్శన్‌రెడ్డి 1971లో న్యాయవాదిగా వృత్తిని ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ప్రాక్టీస్ చేశారు. 1995లో హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005లో గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయ్యారు. 2007 జనవరిలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. జూలై 2011లో పదవీ విరమణ చేశారు. ఆ తర్వాత గోవా తొలి లోకాయుక్త ఛైర్మన్‌గా పనిచేశారు.

వాస్తవానికి సంఖ్యా బలాన్ని బట్టి చూస్తే ఎన్డీఏ కూటమినే ఉపరాష్ట్రపతి పదవిని గెలుచుకుంటుంది. అయినా కూడా తమ ఐక్యతను చాటిచెప్పాలని ఇండియా కూటమి భావిస్తోంది. ఇందులో భాగంగానే ప్రతిపక్ష కూటమి అభ్యర్థిని నిలబెడుతోంది. ప్రస్తుతం మొత్తం ఉభయ సభల సభ్యుల సంఖ్య 782గా ఉంది. సింపుల్ మెజారిటీతో 392 ఓట్లు వచ్చిన అభ్యర్థి గెలుపొందుతారు. ఉభయ సభల్లో ఎన్డీఏ కూటమి బలం 422గా ఉంది. లోక్‌సభలో 293 ఎన్డీఏ కూటమి పక్షాల సభ్యులు, రాజ్యసభలో 129 మంది ఉన్నారు.

ఉపరాష్ట్రపతి ఎన్నిక సెప్టెంబర్ 9న జరగనుంది. అయితే ఏకగ్రీవం కోసం ఎన్డీఏ కూటమి ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా రాజ్‌నాథ్‌సింగ్ ఇండియా కూటమిని సంప్రదించగా.. ఆర్ఎస్ఎస్ మూలాలు ఉన్న వ్యక్తికి సపోర్ట్ చేయమని తేల్చి చెప్పినట్లు సమాచారం.

## రేవంత్‌రెడ్డి నిద్రలో కూడా కేసీఆర్‌నే కలవరిస్తున్నరు : శ్రీనివాస్ గౌడ్



సీఎం రేవంత్‌రెడ్డి నిద్రలో కూడా కేసీఆర్‌నే కలవరిస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత వీ శ్రీనివాస్ గౌడ్ ఎద్దేవా చేశారు. సోమవారం సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి వృత్తి కులాలకు ఏవైనా వరాలు ప్రకటిస్తారని అంతా ఆశించారని, పాపన్న గురించి కొన్ని మంచి మాటలు మాట్లాడతారని అనుకున్నామని, కానీ అలా జరగలేదని అన్నారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు.

సీఎం రేవంత్ ఎక్కడకు వెళ్లినా కేసీఆర్‌ను తిట్టడమే ఎజెండాగా పెట్టుకున్నారు. రాత్రి నిద్రలో కూడా సీఎం రేవంత్ కేసీఆర్‌నే కలవరిస్తున్నారు. ప్రతి దానికి కేసీఆర్ కారణం అనడం తప్ప రేవంత్ చేసిన మంచి పని ఏదీ లేదు. ఎన్నికల్లో గౌడ సోదరులకు కాంగ్రెస్ ఎన్నో హామీలు ఇచ్చింది. ఆ హామీల అమలు గురించి మాట్లాడకుండా రేవంత్ వేరే విషయాలు మాట్లాడుతున్నారు. ఎన్నికలప్పుడూ అబద్ధాలే, ఇప్పుడూ అబద్ధాలేనా..?' అని శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు.

'కేసీఆర్ యాభై శాతంలోపు రిజర్వేషన్లకు చట్టం తెచ్చారని రేవంత్ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారు. కానీ కేసీఆర్ 62 శాతం రిజర్వేషన్ల కోసం ప్రయత్నించారు. సుప్రీంకోర్టుకు వెళ్లి దాన్ని అడ్డుకున్నది కాంగ్రెస్ నేతలే. కాంగ్రెస్ నేతలు స్వప్నారెడ్డి, గోపాల్ రెడ్డి సుప్రీంకోర్టుకు వెళ్లి రిజర్వేషన్లకు యాభై శాతం క్యాప్ విధించేందుకు కారణమయ్యారు. రిజర్వేషన్ల క్యాప్‌కు కాంగ్రెస్ నేతలు కారణం కాదని సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతలైన రాహుల్‌గాంధీ, సోనియాగాంధీల మీద ఒట్టేసి చెప్పగలరా..? అని మాజీ మంత్రి నిలదీశారు.

'రేవంత్ అబద్ధాలను నమ్మేందుకు ఎవరూ సిద్ధంగా లేరు. 20 నెలల్లో 700 మంది గీత కార్మికులు వివిధ ప్రమాదాల్లో మరణించారు. వారికి ఎక్స్ గ్రేషియా కూడా చెల్లించడం లేదు. వైన్ షాపుల్లో గౌడ సోదరులకు 25 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ఇవ్వలేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీనే. ఆ హామీని అమలు చేసే దమ్ములేక కేసీఆర్‌పై నెపం నెడుతున్నారు. కులవృత్తులకు కేసీఆర్ హయాంలో అమలైన పథకాలను ఇపుడు తుంగలో తొక్కారు' అని ఆరోపించారు.

'సర్వాయి పాపన్న పాలించిన ప్రాంతాలను మైనింగ్‌కు అప్పజెప్పామని రేవంత్ నిరాధార ఆరోపణ చేశారు. పాపన్న పాలించిన ప్రాంతాలను పురావస్తు శాఖకు అప్పగిస్తూ జీవో ఇచ్చింది కేసీఆర్ పాలనలోనే. రేవంత్ హయాంలోనే పాపన్న పాలించిన ప్రాంతాలను మైనింగ్‌కు ఇచ్చారు. ఆ మైనింగ్‌ను కాంగ్రెస్ నేతలకే అప్పగించారు. జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెడతామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పటివరకు పెట్టలేదు' అని శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు.

'పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సీఎం రేవంత్ రెడ్డిని రేవంత్ గౌడ్ అని సంబోధించిన విషయాన్ని శ్రీనివాస్ గౌడ్ ప్రస్తావించారు. కల్తీ కల్లు పేరుతో గౌడ సోదరులను జైల్లో పెట్టినందుకు పీసీసీ చీఫ్ సీఎం రేవంత్‌ను రేవంత్ గౌడ్ అని పిలిచారా..? గౌడ సోదరులకు ఇచ్చిన ఏ హామీని కూడా అమలు చేయనందుకు రేవంత్ రెడ్డి రేవంత్ గౌడ్ అయ్యారా..? ' అని మండిపడ్డారు.

'బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే చట్టం తెచ్చి రేవంత్ రెడ్డి తన చిత్తశుద్ధిని చాటుకోవాలి. అబద్ధాలు తగ్గించి హామీల అమలుపై దృష్టి సారించాలి. మంచి పనులకు క్రెడిట్ తీసుకుని, చెడ్డ పనులకు కేసీఆర్ కారణమంటే ఊరుకునేది లేదు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి' అని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. ఈ ప్రెస్‌మీట్‌లో బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్ పటేల్, బీఆర్ఎస్ నేత గౌతం ప్రసాద్ కూడా పాల్గొన్నారు.

## ప్రతి ప్రయత్నం సమాజ పురోగతికి దోహదం చేస్తుంది



విద్యార్థులు క్షేత్రస్థాయిలో పరిశోధన ప్రారంభించినప్పుడే పలు విషయాలు బోధపడతాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ములుగు మండలంలోని ములుగు తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలో విద్యార్థుల సౌకర్యం కోసం అక్షయ డైనింగ్ హాల్‌ను తెలంగాణ వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. తెలంగాణ అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ వెల్ఫేర్ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, కొండా లక్ష్మణ్, విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డీ,రాజిరెడ్డి, లతో కలిసి ఆయన ప్రారంభించారు. అందుకు ముందు యూనివర్సిటీ ఆవరణలో మొక్కలు నాటారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు వ్యవసాయ రంగంలో క్షేత్రస్థాయిలో పరిశోధనలు ప్రారంభించినప్పుడే ఉన్నత జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అని అన్నారు. ప్రతి విద్యార్థికి ప్రభుత్వ ఉద్యోగాలే వస్తాయని ఆశ కాకుండా తమ నేర్చుకున్న పరిశోధనలపై ప్రత్యేక శ్రద్ధ చూపినప్పుడు వారే పట్టుదలతో ఎదుగుతారన్నారు. విద్యార్థులు కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని అందులో భాగంగా వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తుందన్నారు. వ్యవసాయ రంగంలో నూతన వరవడిని తో పరిశోధనలు చేసి, రైతుల జీవితాల్లో మార్పు తీసుకురావాలని ఆశిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఈ సౌకర్యం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని వ్యవసాయ రంగంలో నాణ్యమైన పరిశోధనలు చేయడానికి ఇది ప్రేరణనిస్తుందని తెలిపారు. విద్యార్థులు కూడా ఈ ఏర్పాటుకు వ్యాసారంగా పలు విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అందుకు విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తూ, ఇక్కడి పరిశోధనల ద్వారా వ్యవసాయ రంగంలో కొత్త ఆవిష్కరణలు తీసుకురావడానికి ప్రయత్నించవచ్చు అన్నారు. విద్యార్థులు వ్యవసాయ రంగంలో నూతన పద్ధతులు, పరిశోధనలు చేయడానికి ఇది ప్రోత్సాహకంగా మారుతుందన్నారు. విద్యార్థులు బాధ్యతగా భావించి వారి విధులు నిర్వర్తించడంలో నిజాయితీగా ఉండాలని కోరారు ఎందుకంటే ప్రతి చిన్న ప్రయత్నం సమాజం మరియు దేశం యొక్క పురోగతికి దోహదపడుతుందన్నారు. అదేవిధంగా విద్యార్థులను వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం గ్రామాల్లోని రైతుల వద్దకు తీసుకెళ్లి పలు సూచనలు తీసుకుంటే వ్యవసాయ రంగంపై పట్టు సాధించవచ్చు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి, మినిస్టర్ ఓఎస్డి చంద్రమోహన్ రెడ్డి, ఏఎంసీ చైర్పర్సన్ విజయ మోహన్, ఏ భగవాన్ ఎన్ శ్రీనివాసన్, చిన్న సురేష్ కుమార్ విజయ్, సతీష్, పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారం ఉన్నా ,లేకున్నా

## ప్రజల పక్షాన పోరాడేది సిపిఎం పార్టీ

**-ఎండీ జాహంగీర్**
**రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శి**




మోత్కూర్ ,19 ఆగస్టు (క్రాంతి న్యూస్): పేదప్రజల పక్షాన నిరంతరం పోరాడేది కమ్యూనిస్టులేనని, అధికారం ఉన్నా, లేకున్నా సిపిఎం పార్టీ ప్రజాసమస్యల పరిష్కారానికై ఉద్యమాలు నిర్వహిస్తుందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి ఎండీ జాహంగీర్ అన్నారు. మోత్కూర్ లో జరుగుతున్న ఆత్మకూర్,గుండాల,అడ్డగూడూర్, మోత్కూర్ మండలాల రాజకీయ శిక్షణా తరగతులలో ఆయన రెండవ రోజు పార్టీ విశష్టత - నిర్మాణం క్లాసు బోధించారు. సమాజంలో దోపిడీ వర్గ శక్తులకు వ్యతిరేకంగా పేదప్రజల హక్కుల కోసం సిపిఎం పార్టీ అవిశ్రాంతంగా పోరాడుతూ, హామీల అమలుకై ఉద్యమాలు నిర్వహిస్తుందని అన్నారు. కేంద్రంలో మూడు సార్లు అధికారంలోకి బీజేపీ ప్రజలపై పన్నుల రూపంలో అనేక బారాలు మోపిందని, మతతత్వ ఏజెండాతో ప్రజలను రెచ్చగొడుతూ రాజకీయ లబ్దిపొందాలని చూస్తుందని, దేశంలో ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేసి ప్రజల్లో ఆర్థిక అసమానతలను పెంపొదిస్తుందని వివరించారు. పెట్టుబడి దారులకు 90/ శాతం సంపదను దోచిపెట్టి సామాన్య ప్రజలను రైతులను ఆర్థికంగా వెనుకబాటుకు గురించేస్తుందని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేక వ్యవసాయ రంగం వ్యవసాయ రంగం నిర్వీర్యం అవుతుందని, మన దేశం నుండి ప్రపంచ దేశాలకు ఎగుమతి అవుతున్న అనేక రకాల వ్యవసాయ ఎగుమతులకు శుంకాలు విధించెందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను పార్టీ కార్యకర్తలు ప్రజలు వివరించి, ప్రజాసమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మద్దెపురం రాజు, రాచకొండ రాములమ్మ, మోత్కూర్ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, ఆత్మకూర్(యం) మండల కార్యదర్శి వేముల బిక్షం, అడ్డగూడూర్ మండల కార్యదర్శి బుర్ర అనిల్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు పైళ్ల యాదిరెడ్డి, మండల కమిటీ సభ్యులు పైళ్ల రాంరెడ్డి, కురిమేటి యాదయ్య, కందుకూరి నర్సింహా, దడిపల్లి ప్రభాకర్, మెతుకు అంజయ్య, బిక్షం,తదితరులు పాల్గొన్నారు.

# వరుస ఘటనలు.. ప్రమాదకర కేబుళ్లను తొలగిస్తున్న విద్యుత్ అధికారులు



హైదరాబాద్,19 ఆగస్టు (క్రాంతి న్యూస్): జీహెచ్ఎంసీ పరిధిలో ఇటీవల వరుసగా జరుగుతున్న ప్రమాదాలపై విద్యుత్ శాఖ అధికారుల్లో కదలిక వచ్చింది. రామాంతాపూర్, పాతబస్తీ బండ్లగూడలో జరిగిన విద్యుత్ ప్రమాదాలపై విద్యుత్ శాఖ అధికారులు దిద్దుబాటు చర్యలు చేపట్టారు. జీహెచ్ఎంసీ పరిధిలోని వివిధ డివిజన్‌లలో కరెంటు స్తంభాలకు ప్రమాదకరంగా వేలాడుతున్న కేబుళ్లను అధికారులు తొలగిస్తున్నారు. ఉప్పల్, రామాంతాపూర్, చిలకానగర్‌లలో విద్యుత్ అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు.

# ల్యాండ్ రిజిస్ట్రేషన్ కోసం లంచం డిమాండ్.. ఏసీబీకి చిక్కిన ఇద్దరు అవినీతి అధికారులు



ఆమనగల్,19 ఆగస్టు (క్రాంతి న్యూస్): ఏసీబీ దాడులు చేసి ఎంతో మంది అవినీతి అధికారులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంటున్నా రాష్ట్రంలో అవినీతికి మాత్రం తెరపడటంలేదు. నిత్యం ఎక్కడో ఒకచోట లంచాల పర్వం కొనసాగుతూనే ఉంది. తాజాగా రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలంలో ఇద్దరు అవినీతి అధికారులు ఏసీబీకి పట్టుబడ్డారు.ఆమనగల్ మండల రెవెన్యూ అధికారి చింతకింది లలిత, మండల సర్వేయర్ కోట రవి లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. తన అమ్మమ్మ పేరు మీద ఉన్న భూమిని తన పేరు మీదకు రిజిస్ట్రేషన్ చేయడానికి, రికార్డుల్లో కొన్ని కరెక్షన్స్ చేయడానికి తహసీల్దార్, సర్వేయర్ చెరొక రూ.50 ఇవ్వాలని డిమాండ్ చేశారని ఫిర్యాదుదారు తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

దాంతో హైదరాబాద్ నగర రేంజ్ రెండో యూనిట్‌కు చెందిన అధికారులు రంగంలోకి దిగారు. సర్వేయర్ ఫిర్యాదుదారు నుంచి రూ.50 వేలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను మొదలుపెట్టడం కోసం తహసీల్దార్ లలిత అప్పటికే రూ.50 వేలు లంచం తీసుకున్నట్లు గుర్తించారు. నిందితులిద్దరినీ ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు.

ఈ మేరకు తెలంగాణ అవినీతి నిరోధక విభాగం ప్రజాసంబంధాల అధికారి పేరుతో ఒక ప్రకటన విడుదల చేశారు. ఎవరైనా ప్రభుత్వ అధికారి లంచం కోసం డిమాండ్ చేస్తే ప్రజలు 1064 నెంబర్‌కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిధంగా వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

# ప్రభుత్వ హాస్పిటల్ ప్రధాన రహదారి బురదమయం



మోత్కూర్ ,19 ఆగస్టు (క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండల కేంద్రంలో ప్రభుత్వ హాస్పిటల్ లోని వచ్చే ప్రజలు తీవ్ర అసౌకర్యాలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. ప్రభుత్వ హాస్పిటల్ లోనికి వెళ్లాలంటే బురద నీటిలో కాళ్లు తడవాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రధాన రహదారి వద్ద పెద్ద పెద్ద బురద గుంటలు కనిపిస్తాయి. ఆస్పత్రిలోకి వెళ్లేందుకు రోగులు.గర్భిణీలు వెళ్లాలంటే నడిచే మార్గమే లేక ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం గ్రామాల నుండి ఆసుపత్రి కోసం రోగులు వస్తూ ఉంటారు. అయితే అక్కడ ఉండే నీరు, బురద వల్ల వారు నడవలేక ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి హాస్పిటల్ ముందు దారి మరమ్మతులు చేసి, బురద నీటి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# వరదలో కొట్టుకుపోయి వ్యక్తి మృతి



మోత్కూర్ ,19 ఆగస్టు (క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని వెలువర్తి గ్రామంలో చేపల వేట విషాదంగా మారింది. వరద ఉధృతికి కొట్టుకుపోయిన మోత్కూరు మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన శివరాత్రి నవీన్ మృతదేహాన్ని పోలీసులు వెలికి తీశారు., సోమవారం సాయంత్రం పాలడుగు గ్రామానికి చెందిన దాదాపు 10 మంది యువకులతో కలిసి వెలువర్తి సమీపంలోని వాగులో చేపల వేటకు వెళ్లారు. ఈ సమయంలో ఆకస్మికంగా వచ్చిన వరద ప్రవాహంలో నవీన్ కొట్టుకుపోయాడు. సహచరులు తీవ్రంగా వెతికినా అతని ఆచూకీ దొరకకపోవడంతో విషయం పోలీసులకు తెలియజేశారు. సమాచారం అందుకున్న మోత్కూరు పోలీసులు, స్థానికులు రాత్రంతా గాలింపు చర్యలు కొనసాగించారు. చివరికి మంగళవారం ఉదయం సంఘటన స్థలానికి కొద్ది దూరంలోనే మృతదేహం లభించింది.ఈ దుర్ఘటనతో పాలడుగు గ్రామస్థులు, బంధువులు కన్నీరు మున్నీరవుతున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



మోత్కూర్ ,19 ఆగస్టు (క్రాంతి న్యూస్): ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం రోజు మోత్కూర్ మండలం అనాజీపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలించారు.గ్రామంలో మొత్తం ఎన్ని ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయ అవి ఏఏ దశలో ఉన్నాయో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఇప్పటి వరకు జరిగిన నిర్మాణ పనులకు డబ్బులు లబ్ధిదారుల అకౌంట్ లలో పడ్డాయా, ఏమైనా పెండింగ్ ఉన్నాయా అని పంచాయతీ సెక్రటరీ, ఎంపీఓలను అడిగి తెలుసుకున్నారు .బేస్మెంట్ లెవెల్ పూర్తయిన వారికి ప్రతి సోమవారం లక్షల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందన్నారు.లబ్ధిదారులు అందరూ కూడా


# మార్వాడీల తీరు తెలంగాణ అస్తిత్వానికే ప్రమాదం.. ప్రొఫెసర్ హరగోపాల్ సెన్సేషనల్ కామెంట్స్




హైదరాబాద్,19 ఆగస్టు (క్రాంతి న్యూస్):నేటి తరం మార్వాడీ ల తీరు తెలంగాణ అస్తిత్వానికే ప్రమాదకరంగా మారిందని ప్రొఫెసర్ హరగోపాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ.. మార్వాడీల వల్ల తెలంగాణలో చిరు వ్యాపారుల తీవ్రంగా నష్టపోతున్నారని కామెంట్ చేశారు. గతంలో మన రాష్ట్రంలో మార్వాడీలు ఉన్నప్పటికీ అంతా కలిసిమెలిసి వ్యాపారాలు చేసుకునే వారని, ఇప్పుడు ఆ పరిస్థితులు లేవని అన్నారు. వ్యాపారాలు చేసుకోవాడానికి మన రాష్ట్రానికే వచ్చి తెలంగాణ సంస్కృతి, భాషనను అవమానిస్తున్నారని ఫైర్ అయ్యారు. వాళ్ల తీరు ఇప్పటికైనా మారకపోతే.. తెలంగాణ లాంటి ఉద్యమం మరొకటి చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని హెచ్చరించారు. నాడు ఆంధ్ర వలస పాలకులతో యుద్ధం చేయాల్సి వచ్చిందని.. నేడు మార్వాడీలతో ప్రత్యక్ష యుద్ధం తప్పదని ప్రొఫెసర్ హరగోపాల్ జోస్యం చెప్పారు.

# భార్య వివాహేతర సంబంధం..

## సెల్ఫీవీడియోతో భర్త బలవన్మరణం



భద్రాద్రికొత్తగూడెం, 19 ఆగస్టు (క్రాంతి న్యూస్): మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తూ ఆమె భర్త మృతికి కారణమైన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కటకటాల పాలయ్యాడు. ఈ విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలురుపాడు మండలం సూర్యాతండాకు చెందిన వాంకుడోత్ బావుసింగ్ ములుగు జిల్లా వాజేడు మండలం బిజినేపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ క్రమంలో జూలురుపాడుకు చెందిన ఓ మహిళతో పరిచయం ఏర్పడి అది కాస్త వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఈ విషయం సదరు మహిళ భర్తకు తెలియడంతో అతను సూసైడ్ నోట్ రాసి సెల్ఫీ వీడియో తీసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. సూసైడ్ నోట్, సెల్ఫీ వీడియో ఆధారంగా కేసు నమోదు చేసిన కొత్తగూడెం పోలీసులు సదరు ఉపాధ్యాయుడిని ఈనెల 11వ తేదీన అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిసింది. ఈ విషయంపై ఎంఈఓ వెంకటేశ్వర్లును వివరణ కోరగా బావుసింగ్‌ను అరెస్ట్ చేసిన మాట వాస్తమే కాని తనకు, జిల్లా విద్యాశాఖకు ఎలాంటి సమాచారం లేదన్నారు. విద్యార్థుల భవిష్యత్ దృష్టా సమీపంలోని మొరుమూరు పాఠశాల నుంచి ఓ ఉపాధ్యాయుడిని బిజినేపల్లి పాఠశాలకు పంపిస్తున్నట్లు తెలిపారు.

# మద్యం ప్రియులకో గుడ్ న్యూస్.. ఇక రాత్రి 12 వరకూ..



అనంతపురం,19 ఆగస్టు (క్రాంతి న్యూస్): కొత్త బార్ పాలసీ సెప్టెంబర్ 1వ తేదీ నుంచి అమలవుతుందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఉమ్మడి అనంతపురం జిల్లా డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య పేర్కొన్నారు. సోమవారం అనంతపురంలోని ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో సూపరింటెండెంట్ రామ్మోహన్‌రెడ్డి, ఇతర అధికారులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీ నాగమద్దయ్య మాట్లాడుతూ.. ఏపీ ప్రభుత్వం 2025-2028 సంవత్సరాలకు కొత్త బార్ పాలసీ తీసుకొచ్చిందన్నారు.

ఆ మేరకు బార్ల లైసెన్సుల కోసం సోమవారం నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు తెలిపారు. అనంతపురం జిల్లాలో మున్సిపల్ కార్పొరేషన్‌లో 9 బార్లు, గుంతకల్లులో 3, తాడిపత్రిలో 4, రాయదుర్గం, గుత్తి, కళ్యాణదుర్గంలో ఒకటి చొప్పున బార్లు ఉన్నాయని, సత్యసాయి జిల్లాలో హిందూపురంలో 3, ధర్మవరంలో 3, కదిరిలో 3, పెనుకొండ, మడకశిరలో ఒకటి చొప్పున ఉన్నాయని వివరించారు. మొత్తం 30 బార్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. గతంలో బార్లను వేలం పద్ధతిలో కేటాయించే వారని, ప్రస్తుతం లాటరీ డ్రా విధానంలో కేటాయిస్తామని అన్నారు.

2022-25 బార్ పాలసీలో జనాభా స్లాబ్ మేరకు బార్లకు దరఖాస్తు ఫీజు రూ. 5 లక్షలు, రూ.7.5 లక్షలు, రూ. 10 లక్షలు ఉండేదన్నారు. కొత్త విధానంలో దరఖాస్తు ఫీజు అన్నింటికి రూ. 5 లక్షలు, ప్రాసెసింగ్ ఫీజు రూ.10వేలు నిర్ణయించారని తెలిపారు. పారదర్శకంగా ఉండాలన్న ఉద్దేశంతో ప్రతి బార్‌కు కనీసం నాలుగు దరకాస్తులు రావాలన్న షరతును ప్రభుత్వం విధించిందన్నారు. 50 వేలలోపు జనాభా ఉన్న బార్లకు లైసెన్స్ ఫీజు రూ. 35 లక్షలు, 50 వేల నుంచి 5 లక్షల జనాభా ఉన్న బార్లకు రూ. 55 లక్షలు, 5 లక్షల పైబడిన జనాభా ఉన్న బార్లకు రూ.

75 లక్షల ఫీజును ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. గతంలో ఉన్న ఫీజులతో పోలిస్తే భారీగా తగ్గించారని అన్నారు. కొత్త బార్ల నిర్వహణ సమయాన్ని కూడా పెంచారన్నారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకూ నడపవచ్చు అన్నారు. లైసెన్సు ఫీజును ఆరు వాయిదాల్లో చెల్లించవచ్చునని తెలిపారు. గతంలో ముందే రెస్టారెంట్ తప్పనిసరిగా ఉండాలనే నిబంధన ఉండేదని, కొత్త విధానంలో లైసెన్సు వచ్చిన 15 రోజుల వరకు గడువు ఉంటుందని స్పష్టం చేశారు.

ఈ నెల 26వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్లలో వేయవచ్చు అన్నారు. దరఖాస్తులను రెండు జిల్లాల్లోని ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయాల్లో అందజేయాలన్నారు. 28వ తేదీ లాటరీ డ్రా ఉంటుందన్నారు. కార్యక్రమంలో అనంతపురం సీఐ సత్యనారాయణ, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# పీ4.. సమాజానికి తిరిగి ఇవ్వాలనే ‘గివ్ బ్యాక్’ సిద్ధాంతం: సీఎం చంద్రబాబు



అమరావతి,19 ఆగస్టు (క్రాంతి న్యూస్):పీ4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ప్రారంభించారు. పేదరికాన్ని సమూలంగా, శాశ్వతంగా నిర్మూలించాలనే బలమైన లక్ష్యంతో పీ4 విధానానికి రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసింది. పీ4ను ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. తొలిదశలో 15 లక్షల బంగారు కుటుంబాల ఎంపికపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. మార్గదర్శుల ఎంపికపై అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించారు. పీ4 సంబంధిత మార్గదర్శులతో ఇప్పటికే సీఎం చంద్రబాబు ప్రత్యేక భేటీలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఇవాళ పీ4 పథకాన్ని ప్రారంభించిన సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. పీ4 చాలామంది జీవితాల్లో గొప్పమార్పు అవుతుందని ఉద్ఘాటించారు. ఇంటర్ పాస్ అయిన అమ్మాయికి రెండు నెలల్లో ట్రైనింగ్ ఇచ్చి నెలలో ఉద్యోగం ఇచ్చి ఉపాధి కల్పించామని చెప్పుకొచ్చారు. ఆ అమ్మాయి భవిష్యత్తులో మార్గదర్శి కావాలని కోరుకుంటుందని తెలిపారు సీఎం చంద్రబాబు.

అండగా ఉండాలి..

పీ4పై శక్తి ఉండే ప్రతి వ్యక్తి అండగా ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. గివ్ బ్యాక్ అనేది మన సమాజ నినాదం కావాలని దిశానిర్దేశం చేశారు. సమాజం వల్ల పైకి వచ్చిన వారు తిరిగి సమాజానికి ఎంతో కొంత తిరిగి చేయాలని కోరారు. సంపద ప్రజలకు మెరుగైన జీవనం కలిగేలా ఉపయోగపడాలని సూచించారు. ఉగాది రోజు పీ4 కార్యక్రమం గురించి మొదటిసారిగా చెప్పానని.. నేడు ప్రారంభించానని గుర్తుచేశారు. 13,40,600 బంగారు కుటుంబాలను ఇప్పుడు మార్గదర్శులు దత్తతు తీసుకొంటున్నారని తెలిపారు. పీ4లో 15 లక్షలు కుటుంబాలను టార్గెట్‌గా పెట్టుకున్నామని... ఇది మానవతా ధృక్పథంతో చేసే స్వచ్ఛంద కార్యక్రమమని ఉద్ఘాటించారు. పీ4లో చేరాలని ఎవరినీ ఎలాంటి బలవంతం చేయడం లేదని... మీరు ఈ కార్యక్రమంలో పాల్గొంటే మీకు గొప్ప సంతృప్తి కలుగుతుందని చెప్పుకొచ్చారు. 250 కుటుంబాలను తానే దత్తతు తీసుకొని వారిని స్వయంగా మానిటర్ చేస్తున్నానని వివరించారు. ఇకపై ప్రభుత్వ పాలసీలు పేదలకు అనుకూలంగానే ఉంటాయని.. అదే సమయంలో సంపద సృష్టించాలని అన్నారు. ఏమాత్రం మనస్సున్నా పీ4 ఆచరణ సాధ్యమేనని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.

64 లక్షల మందికి పెన్షన్లు..

‘సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లని ఎన్టీఆర్ అన్నారు. అప్పట్లో వెలుగు అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చాం. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా వెలుగు కార్యక్రమం నడిచింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో భారత్ నాల్గోస్థానానికి వచ్చింది. రాబోయే రోజుల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో మూడో స్థానానికి రానుంది. చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. ప్రతీ ఏడాది రైతులకు రూ.20 వేలచొప్పున పెట్టుబడి సహాయం చేస్తున్నాం. కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తున్నాం. ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. గ్యాస్ ధరలు పెరిగాయని మళ్లీ కొందరు కట్టెల పొయ్యి వాడారు. అందుకే మహిళల కోసం ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం. ఒకప్పుడు ఆడబిడ్డలను చదివించే వారు కాదు. కాలేజీలు, ఉద్యోగాల్లో ఆడబిడ్డలకు రిజర్వేషన్లు కల్పించాం. ఫలితంగా చదువుకునే ఆడవారి సంఖ్య పెరిగింది. ఇప్పుడు భర్తల కంటే భార్యలే ఎక్కువగా సంపాదిస్తున్నారు’ అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

# తాడిపత్రి అరాచకాలపై సిట్‌తో విచారణ జరపాలి: పెద్దారెడ్డి



అనంతపురం,19 ఆగస్టు (క్రాంతి న్యూస్): పోలీసులను అడ్డు పెట్టుకుని టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నారని తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మండిపడ్డారు. మంగళవారం అనంతపురంలో కేతిరెడ్డి పెద్దారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. తాడిపత్రికి వెళ్లాలంటే వీసా కావాలా? అని ప్రశ్నించారు. తాడిపత్రి వెళ్లాలంటే జేసీ ప్రభాకర్ రెడ్డి అనుమతి కావాలా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. అందుకోసం.. పోలీసులు చెబితే తాను దరఖాస్తు చేస్తానంటూ కేతిరెడ్డి పెద్దారెడ్డి స్పష్టం చేశారు. తనపై పోలీసులు ఆంక్షలు పెట్టడం దుర్మార్గమని చెప్పారు.


ఆ క్రమంలో తాను ఎక్కడికి వెళ్లినా.. పోలీసులు తన వెంట పడుతున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడిపత్రి పోలీసుల వైఖరి ఏకపక్షంగా ఉందని విమర్శించారు. తాడిపత్రిలో వైసీపీ నేతలపై జేసీ వర్గీయులు దాడులు చేస్తున్నా... పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. జేసీ ప్రభాకర్ రెడ్డికి దమ్ము ధైర్యం ఉంటే అభివృద్ధిలో పోటీ పడాలంటూ ఈ సందర్భంగా కేతిరెడ్డి సవాల్ విసిరారు.

రాజకీయ కక్ష సాధింపు చర్యలు గొప్పతనం అనుకుంటున్నారా? అంటూ జేసీ ప్రభాకర్ రెడ్డిని పెద్దారెడ్డిని సూటిగా ప్రశ్నించారు. జేసీ ప్రభాకర్ రెడ్డి చేతిలో పోలీసు అధికారులు బందీ అయ్యారంటూ నిప్పులు చెరిగారు. హైకోర్టు ఆదేశాలు ఉన్నా... తనను తాడిపత్రిలోకి అనుమతించ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాడిపత్రి అరాచకాలపై సిట్ విచారణ జరపాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తద్వారా తాడిపత్రిలో తాను దౌర్జన్యం చేశానో... జేసీ ప్రభాకర్ రెడ్డి అరాచకం చేశారో తేలుతుందని స్పష్టం చేశారు.

తాడిపత్రి ప్రజలు నిజంగా నన్ను అడ్డుకుంటే తన ఇల్లు రాసిస్తానంటూ ప్రత్యర్థులకు సవాల్ విసిరారు. పోలీసుల అండతోనే జేసీ ప్రభాకర్ రెడ్డి, టీడీపీ నేతలు అడ్డుకునే కుట్రలు చేస్తున్నారని ఆందోళన చెందారు. ప్రజల నుంచి అక్రమ వసూళ్లు చేయడం మానుకోమంటూ జేసీ ప్రభాకర్ రెడ్డికి ఆయన హితవు పలికారు. తాడిపత్రి నియోజకవర్గంలో తనకు 80 వేల ఓట్లు వచ్చాయని గుర్తు చేశారు. దీంతో తాడిపత్రి ప్రజలు తనను వ్యతిరేకించటం లేదని ఆయన స్పష్టం చేశారు.

## ‘హరిహర వీరమల్లు’ కోసం ప్రభుత్వ నిధులు?..

# పవన్ కళ్యాణ్ పై హైకోర్టులో పిటిషన్



ఏపీ ,19 ఆగస్టు (క్రాంతి న్యూస్): ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై మాజీ ఐఏఎస్ అధికారి ఎస్.విజయ్ కుమార్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పవన్ కళ్యాణ్ ఇటీవల నటించి ప్రేక్షకుల ముందుకు వచ్చిన ‘హరిహర వీరమల్లు’ సినిమా ప్రమోషన్ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిధులను వాడుకుని దుర్వినియోగం చేశారని ఆయన తన పిటిషన్‌లో ఆరోపించారు. ఈ ఆరోపణలపై సీబీఐతో విచారణ జరిపించాలని ఎస్.విజయ్ కుమార్ హైకోర్టుని కోరారు. అయితే విజయ్ కుమార్ దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను హైకోర్టు విచారణకు స్వీకరించింది. కేసు విచారణ జాబితాలో సీబీఐ, ఏసీబీ న్యాయవాదుల పేర్లను చేర్చాల్సిందిగా రిజిస్ట్రీకి ఆదేశాలు జారీ చేసింది. అలాగే ఈ కేసు తదుపరి విచారణను హైకోర్టు వారం రోజుల పాటు వాయిదా వేసింది.

# క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఎమ్మెల్యే అయినా కఠిన చర్యలు తప్పవ్: పల్లా శ్రీనివాసరావు



అమరావతి,19 ఆగస్టు (క్రాంతి న్యూస్): గాడి తప్పిన ఎమ్మెల్యేల చర్యలను తెదేపా చూస్తూ ఊరుకోదని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. అనంతపురం అర్బన్ తెదేపాలో వర్గపోరు నేపథ్యంలో మీడియాతో ఆయన మాట్లాడారు. క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఎమ్మెల్యే అయినా.. ఇంకొకరైనా పార్టీ ఉపేక్షించదన్నారు. కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా వెనకడుగు వేయబోమని పల్లా శ్రీనివాసరావు హెచ్చరించారు. “ఎమ్మెల్యేల వ్యవహార శైలిని సీఎం చంద్రబాబు నిత్యం పర్యవేక్షిస్తున్నారు. పార్టీకి నష్టం కలిగించేవిధంగా ఉంటే ఎందుకు ఉపేక్షించాలి? కొన్ని సందర్భాల్లో ఫేక్ వీడియోలతో ఎమ్మెల్యేలపై కుట్ర జరుగుతోంది. ఇలాంటి వ్యవహారాల నేపథ్యంలో వారు కూడా అప్రమత్తంగా ఉండాలి” అని పల్లా శ్రీనివాసరావు అన్నారు.

అనంతపురం అర్బన్ తెదేపా గ్రూపు రాజకీయాలపై అధిష్ఠానం దృష్టిసారించింది. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వైఖరిపై సీఎం చంద్రబాబు ఇప్పటికే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి మధ్య కొనసాగుతున్న పంచాయితీ తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు వద్దకు చేరింది. ఇరువర్గాల నుంచి వివరణ తీసుకుని అధిష్ఠానానికి నివేదిస్తామని ఆయన తెలిపారు.

# శ్రీవారి భక్తులకు గుడ్‌న్యూస్.. పెరగనున్న శ్రీవాణి కోటా..!?



తిరుమల ,19 ఆగస్టు (క్రాంతి న్యూస్): తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనానికి వెళ్లే భక్తులకు మరో శుభవార్త చెప్పేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కసరత్తు ప్రారంభించినట్టుగా తెలుస్తోంది.. ఇప్పటికే శ్రీవాణి దర్శన టికెట్లు, వాటిపై దర్శనం విషయంలో కీలక మార్పులు చేసిన టీటీడీ.. ఇప్పుడు శ్రీవాణి దర్శన టిక్కెట్ల సంఖ్య పెంచే యోచనలో ఉంది.. ప్రస్తుతం జారి చేస్తున్న 1500 టిక్కెట్లను 2 వేలకు పెంచేందుకు వున్న అవకాశాలను పరిశీలిస్తున్నారు టీటీడీ ఉన్నతాధికారులు.. ప్రస్తుతం నిత్యం ఆన్ లైన్ లో 500 టిక్కెట్లు.. ఆఫ్ లైన్ లో 1000 టిక్కెట్లు జారీ చేస్తూ వస్తుంది టీటీడీ.. అయితే, ఆఫ్‌లైన్‌లో ఉన్న డిమాండ్ దృష్ట్యా.. ఆఫ్ లైన్ లో మరో 500 టిక్కెట్లు పెంపునకు వున్న అవకాశాలను పరిశీలిస్తుంది టీటీడీ.. ఆఫ్ లైన్ లో 500 టిక్కెట్లు పెంచితే. రేణిగుంట విమానాశ్రయం కోటాను 200 నుంచి 400 పెంచాలని భావిస్తున్నారట.. ఇక, ఆ తర్వాత తిరుమల కోటా 800 నుంచి 1100 పెరిగే అవకాశం ఉందని లెక్కలు వేస్తున్నారట.. అయితే, దీనిపై టీటీడీ కసరత్తు పూర్తి చేసిన తర్వాత అధికారికంగా ప్రకటన వచ్చే అవకాశం కనిపిస్తోంది..

# వివేకా కుమార్తె, అల్లుడిపై పెట్టిన కేసులను క్వాష్ చేసిన సుప్రీం కోర్టు



దిల్లీ,19 ఆగస్టు (క్రాంతి న్యూస్): వివేకా హత్య కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ ఎన్.కె. సింగ్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది. వివేకా కుమార్తె సునీతతోపాటు, అల్లుడు నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, అప్పటి సీబీఐ విచారణాధికారి రాంసింగ్‌పై పెట్టిన కేసులను క్వాష్ చేస్తామని ధర్మాసనం పేర్కొంది.

వివేకా కుమార్తె సునీత తరఫున న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. అవినాష్ సహా ప్రధాన నిందితుల బెయిల్ రద్దు చేయాలని కోరారు. సుప్రీంకోర్టు గడువు వల్లే దర్యాప్తు ముగించినట్లు సీబీఐ చెబుతోందని లూథ్రా వివరించారు. వివేకా హత్య కేసులో మరింత లోతుగా దర్యాప్తు అవసరం ఉందని పేర్కొన్నారు. అసలు సూత్రధారులు, పాత్రధారులు ఎవరో బయటకు రావాల్సి ఉందన్నారు. సాక్షులను బెదిరించడం, సాక్ష్యాలను నాశనం చేయాలని ప్రయత్నిస్తున్నారని లూథ్రా కోర్టుకు వెల్లడించారు. సునీత దంపతులతోపాటు రాంసింగ్‌పైనా కుట్రపూరితంగా కేసులు నమోదు చేశారని వివరించారు. దీంతో ఆ కేసులను సుప్రీంకోర్టు క్వాష్ చేసింది.

సీబీఐ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. "నిందితులను కాలపరిమితి లేకుండా జైలులో ఉంచడం మంచిది కాదు. కానీ.. హత్య తీరు చూస్తే నిందితులకు 2, 5 ఏళ్లు చాలా తక్కువే అనిపిస్తోంది. ఆధారాలు చెరిపేయడం, సాక్ష్యాధారాలు లేకుండా చేయడం నిరూపితమైంది. ముందు గుండెపోటు అని.. తర్వాత రక్తపు వాంతులని ప్రచారం చేశారు. హత్య అని తెలియకుండా అన్ని విధాలా ప్రయత్నం చేశారు. అన్ని వివరాలు దర్యాప్తులో పూర్తిగా బయటపడ్డాయి" అని ఎస్వీ రాజు కోర్టుకు వివరించారు.

ఏపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది హుజేఫా అహ్మదీ వాదనలు వినిపిస్తూ.."నిందితుడు శివశంకర్ రెడ్డి కొడుకు చైతన్య రెడ్డి మెడికల్ క్యాంప్ పేరుతో కడప జైలుకు వెళ్లారు. ఇందుకు సంబంధించి అన్ని ఆధారాలు ఫొటోలతో సహా ఉన్నాయి. జైలుకెళ్లి అప్రూవర్ దస్తగిరిని బెదిరించినట్లు సాక్ష్యాలున్నాయి" అని పేర్కొన్నారు. ఇక ఈ కేసులో కోర్టు మరణశిక్ష విధించే అవకాశం కూడా ఉందని సీబీఐ తరపు న్యాయవాది పేర్కొన్నారు.

# 'ఫోటోగ్రఫీ అభిరుచి అందరికీ రాదు.. మంచి నైపుణ్యం ఉండాలి'

## : మంత్రి పొన్నం



హిమాయత్ నగర్,19 ఆగస్టు (క్రాంతి న్యూస్): ఫొటోగ్రఫీ అభిరుచి అందరికీ రాదు. మంచి నైపుణ్యం ఉండాలని బీసీ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం బషీర్ బాగ్‌లోని టీయూడబ్ల్యూజే కార్యాలయ ఆడిటోరియంలో, తెలంగాణ స్టేట్ ఫొటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ నిర్వహించిన ఫొటో ప్రదర్శనను రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి లు ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫొటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు. ఫొటోలు సందర్భాన్ని బట్టి కళాత్మకంగా బంధించడం అంత సులభం కాదని ఆయన అన్నారు. తాను విద్యార్థి సంఘ నాయకుడిగా ఉన్నప్పుడు, తెలంగాణ ఉద్యమ సమయంలో, బీఆర్ఎస్ ప్రభుత్వంలో అధికార, ప్రతిపక్షంలో ప్రత్యక్షంగా ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నాం. ఆ ఫొటోలు చూస్తుంటే మన గతాన్ని గుర్తు చేస్తుంటాయి. మీ సమస్యలు మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామన్నారు. మీ కళాత్మక నైపుణ్యం క్షణాల్లో ఆలోచించే విధంగా ఫొటోలు ఉండాలి. మీ ఫొటోలు చిరస్థాయిగా మిగులుతాయి. అవే మన జ్ఞాపకాలు అని పొన్నం తెలిపారు.

నా గత ఫొటోలు ఫైల్ చేసుకుని సమీకరించుకుంటానని, 1995 నుండి 30 సంవత్సరాలుగా ఉన్న ఫొటోలు ఉన్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, నాగర్ కర్నూలు ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ, తెలంగాణ రాష్ట్ర ఫొటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గంగాధర్, ప్రధాన కార్యదర్శి హరి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రాజేష్, అనీల్ తదితరులతో పాటు పలువురు సీనియర్ ఫొటో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# టీడీపీ నేతలు బాలయ్యను ఫాలో అవుతున్నారు..!

## పవన్ కల్యాణ్ ఎందుకు మాట్లాడటం లేదు..?



ఏపీ ,19 ఆగస్టు (క్రాంతి న్యూస్):తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే దెబ్బకు మహిళలు హడలిపోతున్నారు అంటూ ధ్వజమెత్తారు వైసీపీ అధికార ప్రతినిధి ఆరే శ్యామల.. అంతేకాదు.. టీడీపీ నేతలు మొత్తం ఆ పార్టీ నేత నందమూరి బాలకృష్ణ చెప్పిన మాటలు ఫాలో అవుతున్నారు అంటూ సెటైర్లు వేశారు.. తాజాగా, రాష్ట్రంలో వెలుగు చూసిన కొన్ని ఘటనలపై మీడియాతో మాట్లాడిన ఆమె.. ఎన్నికల ప్రచార సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మహిళల బాధ్యత మాది అన్న చంద్రబాబు, పవన్ కల్యాణ్.. గత 15 నెలలుగా రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారు అని ఫైర్ అయ్యారు.. కూటమి ఎమ్మెల్యేలు అధికారులపై జులుం ప్రదర్శిస్తున్నారు.. మాట వినని అధికారులను వేధిస్తున్నారు.. మహిళా ఉద్యోగులపై ఎమ్మెల్యేల దాష్టీకాలు పెరుగుతున్నాయి.. ఆముదాలవలస టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్ అర్ధరాత్రి మహిళా ఉద్యోగిని కార్యాలయాలకు రమ్మంటున్నారు.. అర్ధరాత్రి వీడియో కాల్స్ చేస్తున్నారు.. మాట వినకపోతే సస్పెండ్.. బదిలీ అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

చంద్రబాబు ప్రభుత్వంలో అధికారులను తమ చెప్పు కింద పెట్టుకుంటున్నారని మండిపడ్డారు శ్యామల.. చిన్న పని కావాలన్నా ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేల చుట్టూ మహిళలు ప్రదక్షిణ చేయాల్సిన పరిస్థితి.. బాధితులు ఫిర్యాదులు చేస్తున్నా పోలీసులు ఫిర్యాదులు స్వీకరించటం లేదు.. తమ అధికారాన్ని దుర్వినియోగం చేసుకుంటూ వేధింపుల పర్వం కొనసాగిస్తున్నారు.. కేసు పెట్టడానికి వెళ్తే పోలీసులు రాజీ చేసుకోమని బాధితులపై ఒత్తిడి తెస్తున్నారు.. ఈ పరిణామాలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బయటకు వచ్చి ఎందుకు మాట్లాడటం లేదు..? అని ప్రశ్నించారు.. ఎమ్మెల్యే ఆదిమూలం ఉదంతంతో పాటు ఇప్పుడు కూన రవికుమార్, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్ కూడా ఇదే తరహా వ్యవహారాలు చేస్తున్నారు.. కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యేల దెబ్బకి మహిళలు హడలిపోతున్నారు.. మహిళల వ్యక్తిత్వ హననం చేయటం ఆనవాయితీగా వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు..

ఇక, గతంలో మహిళా తహసీల్దార్ ను ఆ పార్టీ ఎమ్మెల్యే చింతమనేని వేధిస్తే చంద్రబాబు రాజీ చేశారు.. ఎమ్మెల్యేలతో పోరాడటం నా వల్ల కావటం లేదంటూ.. మహిళలు ఆత్మహత్యాయత్నాలు చేసే పరిస్థితికి వచ్చింది.. ఏపీలో జరుగుతున్న పరిణామాలపై మహిళా హోంమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు శ్యామల.. టీడీపీ నేతలు మొత్తం ఆ పార్టీ నేత నందమూరి బాలకృష్ణ చెప్పిన మాటలు ఫాలో అవుతున్నారంటూ.. గతంలో ఓ సినిమా ఈవెంట్ లో బాలయ్య చేసిన వ్యాఖ్యలపై చురకలు అంటించారు.. గత వైసీపీ ప్రభుత్వంలో మహిళల రక్షణ కోసం దిశ యాప్ ఉండేది.. దాన్ని నిర్వీర్యం చేసి శక్తి యాప్ తెచ్చారు.. ఆ యాప్ పనిచేయదు.. దాని నుంచి ఫిర్యాదులు తీసుకోరని ఆరోపించారు.. మా ప్రభుత్వానికి సత్తా లేదని పవన్ కల్యాణ్ ఓ సందర్భంలో నేరుగా చెప్పారని పేర్కొన్నారు.. మహిళల్ని వేధించిన టీడీపీ నేతలపై చర్యలు తీసుకోవాలన్నారు. అయితే, వైసీపీ పోరాటం చేస్తే తప్ప బాధితులకు న్యాయం జరగటం లేదు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కోకొల్లలుగా మహిళలపై వేధింపుల ఘటనలు పెరిగిపోయాయి.. మా పార్టీ దళిత నేతలపై అనేక అక్రమ కేసులు పెట్టారని ధ్వజమెత్తారు.

టీడీపీ ఎమ్మెల్యే నజీర్ మహిళతో అసభ్యంగా మాట్లాడిన వీడియోలు సోషల్ మీడియాలో అందరూ చూశారు.. ప్రజాప్రతినిధులుగా ఉండి రాష్ట్ర ప్రజలకు ఏం చెప్పాలంటున్నారు..? అని నిలదీశారు శ్యామల.. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఐపీఎస్ అధికారులను వేధించారు.. ఫ్రీ బస్సు అన్నారు.. కొన్ని బస్సులకు పథకం వర్తించదు అని బోర్డులు పెడుతున్నారు.. మాటలు చెప్పటం తప్ప చేసే పనిలో సమర్థత లేదు.. ఏ వీడియో బయటకు వచ్చినా మార్ఫింగ్ అని చెప్పి దాట వేస్తున్నారు.. ఎక్కడ మహిళలకు అన్యాయం జరిగినా వైసీపీ మహిళా నేతలు వెళ్లి అండగా ఉంటున్నారని వెల్లడించారు వైసీపీ అధికార ప్రతినిధి శ్యామల..

# వినాయక విగ్రహం తరలిస్తుండగా విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి, మరొకరికి గాయాలు



కామారెడ్డి ,19 ఆగస్టు (క్రాంతి న్యూస్):గణపతి విగ్రహాన్ని తీసుకెళుతుండగా కరెంటు షాక్ తగిలి ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మరొకరికి తీవ్ర గాయాలైన ఘటన కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఆరేపల్లి గ్రామ శివారులో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే..నిజామాబాద్ జిల్లా పెర్కిట్ నుంచి సిరిసిల్లకు గణపతి విగ్రహాన్ని తీసుకు వెళ్తుండగా పాల్వంచ మండలం ఆరేపల్లి గ్రామ శివారులో 11 కెవి విద్యుత్ వైర్లు తగిలి లక్ష్మీనారాయణ (19) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మరో యువకుడు సాయి (25) కి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు క్షతగాత్రుడిని కామారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. బాధితులు సిరిసిల్ల పట్టణానికి చెందిన వాసులుగా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

# మహారాష్ట్రలో వర్ష భీబత్సం.. 6గురు మృతి మరో 5గురు గల్లంతు



ఇంటర్నెట్ డెస్క్ ,19 ఆగస్టు (క్రాంతి న్యూస్):మహారాష్ట్రలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో కురుస్తున్న ఎడతెరిపిలేని వానలు భీబత్సం సృష్టిస్తున్నాయి. ఈ భారీ వర్షాల కారణంగా నాందేడ్‌లో ఆరుగురు మృతి చెందగా, ఐదుగురు గల్లంతయ్యారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం గడిచిన 24 గంటల్లో మహారాష్ట్ర అంతటా పలుచోట్ల భారీ వర్షాలు కురిశాయి. నాందేడ్ లో నలుగురు మరణించగా, ముంబైలో ఒకరు మరణించారు.

అంతే కాకుండా నాందేడ్ జిల్లాలో వరదల కారణంగా నలుగురు గల్లంతవ్వగా, ముంబైలో ఒకరు గల్లంతయ్యారు. వర్షాల నేపథ్యంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మొత్తం 18 ఎన్డీఆర్ బృందాలు, ఆరు ఎస్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. నాందేడ్‌లో ముఖేడ్ తాలూకాలో ఎస్డీఆర్ఎఫ్ బృందాలు ఇప్పటి వరకు 293 మందిని రక్షించాయని అధికారులు వెల్లడించారు. ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షం జనజీవనానికి అంతరాయం కలిగించడంతో అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్టు తెలిపారు.

# సేవ్ నిమిష ప్రియ.. కేఏపాల్ ఉద్యమం




ఇంటర్నెట్ డెస్క్ ,19 ఆగస్టు (క్రాంతి న్యూస్):కేరళ నర్సు నిమిషా ప్రియ మరణశిక్షను యెమెన్ ప్రభుత్వం తాత్కాలికంగా వాయిదా వేసిన విషయం తెలిసిందే. కేరళ నర్సు ప్రాణాలు కాపాడటానికి ఆమె కుటుంబం, భారత ప్రభుత్వం, మత పెద్దలు, మరోవైపు ప్రజాశాంతి పార్టీ చీఫ్ కేఏపాల్ సైతం తీవ్ర కృషి చేస్తున్న విషయం తెలిసిందే. ఈ మేరకు సేవ్ నిమిష ప్రియ అంటూ కేఏపాల్ ఉద్యమం ప్రారంభించారు. ఈ మేరకు నర్సును కాపాడేందుకు ఉన్న ఒకే ఒక్క మార్గం దియా (బ్లడ్‌మనీ) నష్టపరిహారం కోసం విరాళాలు సేకరించడానికి ఆయన సిద్ధమైనట్లు తెలుస్తోంది. నిమిషా ప్రియ హత్య చేసిన వ్యక్తి కుటుంబానికి బ్లడ్‌మనీ ద్వారా రూ.8.3 కోట్లు ఇచ్చి ఒప్పించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆయన మంగళవారం ఢిల్లీలో ఏపీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. కేరళ నర్సు నిమిష ప్రియను రక్షించడానికి పిలుపునిచ్చారు. యెమెన్ జైలు నుంచి నిమిష ప్రియ నుంచి తనకు లేఖ వచ్చినట్లు కేఏపాల్ తెలిపారు.

'మేము 30 రోజుల్లో, సెప్టెంబర్ 20 నాటికి ఒక మిలియన్ డాలర్ల బ్లడ్ మనీని అందజేస్తాము, మీ కుటుంబ భద్రత రక్షణతో పాటు మీరు కోరుకున్న ఏ దేశంలోనైనా పౌరసత్వం నిర్ధారిస్తాము. అలాగే, యెమెన్ యుద్ధాన్ని పరిష్కరించి, గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్స్‌తో దేశ అవసరాలను తీరుస్తాము. దయచేసి కరుణ చూపండి' అంటూ బాధిత కుటుంబానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన భారత విదేశాంగ శాఖ బ్యాంకు ఖాతాకు విరాళాలు పంపించాలని పేర్కొన్నారు. కాగా, కేరళ నర్సును క్షమించేది లేదని, బ్లడ్ మనీ తీసుకోమని గతంలో హత్యకు గురైన వ్యక్తి సోదరుడు స్పష్టం చేశారు. తమ కుటుంబానికి న్యాయం జరగాలని, షరియా చట్టం ప్రకారం తమకు న్యాయం చేయాలని చేశారు. ప్రస్తుతం బాధిత కుటుంబం నష్టపరిహారంగా బ్లడ్‌మనీ స్వీకరిస్తారా? విషయంపై ఉత్కంఠ నెలకొంది. మరోవైపు తనను కాపాడాలని నిమిష ప్రియ అప్పీల్‌ను సుప్రీం కోర్టు స్వీకరించి, ఆగస్టు 22కు విచారణ వాయిదా వేసింది.

# తెలంగాణలోని ఇద్దరు సివిల్ సర్వెంట్స్‌పై కేంద్రానికి బీఆర్ఎస్ ఫిర్యాదు



ఢిల్లీ,19 ఆగస్టు (క్రాంతి న్యూస్): తెలంగాణలో ఐపీఎస్ అధికారి డీఎస్ చౌహాన్, ఐఏఎస్ అధికారి హరిచందన కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తూ, ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజలను తప్పుదారి పట్టించేలా మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. వారిపై ఢిల్లీలో మంగళవారం కేంద్ర సిబ్బంది, ప్రజా వ్యవహారాల శాఖ మంత్రి జితేంద్ర ప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. ఆ ఇద్దరు అధికారులపై ఆలిండియా సర్వీస్ ప్రవర్తనా నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవాలని తమ ఫిర్యాదులో కోరారు. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతలు సురేష్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్ (ఎమ్మెల్సీ), బాల్క సుమన్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కేంద్ర మంత్రికి ఫిర్యాదు చేశారు.

# మీ కాలేయాన్ని సహజంగా శుభ్రం చేసుకోవాలనుకుంటున్నారా?..



హెల్త్ న్యూస్ , 19 ఆగస్టు (క్రాంతి న్యూస్): మన శరీరంలో కాలేయాన్ని అతి ముఖ్యమైన అవయవంగా పరిగణిస్తారు. మన శరీరాన్ని వంటగది అనుకుంటే.. ఆ వంటగదికి కాలేయమే వంటవాడు. వంటగదిలో ఎన్ని పాత్రలు ఉన్నా, ఆ వంటగది చెఫ్ లేకుండా పనిచేయదు. అదే విధంగా, మన కాలేయం కొవ్వు నిర్వహణ, నిర్విషీకరణ పనిని నిర్వహిస్తుంది. కానీ కొవ్వు కాలేయం విషయంలో లాగా, కాలేయంపై చాలా భారం ఉన్నప్పుడు, అది శరీరానికి తీవ్రమైన ముప్పుగా మారుతుంది. కాలేయంలో సాధారణం కంటే ఎక్కువ కొవ్వు పేరుకుపోయినప్పుడు అది ఫ్యాటీ లివర్‌గా మారుతుంది. ఇది కాలేయ పనితీరును బలహీనపరుస్తుంది. ఫ్యాటీ లివర్ రెండు రకాలు ఉంటాయి. ఒకటి ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ - అధికంగా మద్యం సేవించడం వల్ల వస్తుంది. రెండు నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ - ఇది ఊబకాయం, అనారోగ్యకరమైన జీవనశైలి లేదా ఇతర జీవక్రియ సమస్యల వల్ల వస్తుంది.

ఫ్యాటీ లివర్ లక్షణాలు

త్వరగా అలసిపోయినట్లు అనిపించడం

కడుపు వాపు లేదా ఉబ్బరం

ఆకస్మిక బరువు తగ్గడం లేదా పెరగడం

ఆకలి లేకపోవడం

ఏకాగ్రత తగ్గింది

మానసిక గందరగోళం

ఈ సమస్య నుంచి బయటపడేందుకు ఇవి పాటించండి

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి

మెంతులు, పాలకూర, పుదీనా, కరివేపాకు వంటి ఆకుకూరలు కాలేయ ఆరోగ్యానికి మేలు చేస్తాయి

మీ ఆహారంలో బ్రౌన్ రైస్, ఓట్స్ వంటి తృణధాన్యాలను చేర్చుకోండి, ఇవి నెమ్మదిగా జీర్ణమై కొవ్వు పేరుకుపోకుండా నిరోధిస్తాయి.

అల్లం, వెల్లుల్లి వంటి శోథ నిరోధక ఆహారాలు కాలేయ పనితీరును మెరుగుపరుస్తాయి.

శుద్ధి చేసిన నూనెకు బదులుగా నెయ్యి లేదా వెన్న వాడండి

అదనపు బొడ్డు కొవ్వును తగ్గించండి

పొత్తికడుపులో అధిక కొవ్వు కాలేయంపై ఒత్తిడిని కలిగిస్తుంది, వాపును పెంచుతుంది. బరువు తగ్గడానికి కేలరీల నియంత్రణ, క్రమం తప్పకుండా వ్యాయామం చాలా అవసరం. 10-15% బరువు తగ్గడం వల్ల కాలేయ ఆరోగ్యం గణనీయంగా మెరుగుపడుతుంది.

డీటాక్స్ జ్యూస్‌లు, నీరు త్రాగండి

రోజూ నారింజ, క్యారెట్, పసుపు రసం తాగడం వల్ల కడుపు శుభ్రపడుతుంది, శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచుతుంది. శరీరంలోని విషాన్ని బయటకు పంపుతుంది.

జీర్ణవ్యవస్థ (గట్) ను ఆరోగ్యంగా ఉంచుకోండి

ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థ కాలేయానికి మద్దతు ఇస్తుంది. ప్రోబయోటిక్స్ (పెరుగు, కిమ్చి, కాంగీ), ప్రీబయోటిక్స్ కలిగిన ఆహారాలు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి.

# బెల్లం తిన్నా రోగాలు తప్పవట..!



హెల్త్ న్యూస్ , 19 ఆగస్టు (క్రాంతి న్యూస్): బెల్లంలో కేలరీలు, కార్బోహైడ్రేట్లు ఎక్కువగా కలిగి ఉంటుంది. అందువల్ల దాని అధిక వినియోగం బరువును పెంచుతుంది. మీరు మీ బరువును నియంత్రించాలనుకుంటే పరిమిత పరిమాణంలో మాత్రమే బెల్లం తినండి. ముఖ్యంగా మీరు ఊబకాయంతో బాధపడుతుంటే లేదా బరువు తగ్గడానికి ప్రయత్నిస్తుంటే బెల్లం వినియోగాన్ని తగ్గించండి. బదులుగా, తక్కువ కేలరీలు, ఎక్కువ పోషకాలను అందించే పండ్లు, కూరగాయలను తినండి.

బెల్లంలో సహజ చక్కెర ఉంటుంది. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రమాదకరం. దీనిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి పెరుగుతుంది. ఇది మధుమేహ సమస్యను పెంచుతుంది. అందువల్ల, మధుమేహ వ్యాధిగ్రస్తులు బెల్లం తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించాలి. బదులుగా వారు తమ రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడే, చక్కెర తక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి.

బెల్లం తీసుకోవడం వల్ల దంతాలకు కూడా హానికరం. ఇందులో ఉండే చక్కెర బ్యాక్టీరియాను కలిగిస్తుంది. ఇది దంతక్షయానికి కారణమవుతుంది. అందువల్ల, రాత్రి పడుకునే ముందు మీ దంతాలను పూర్తిగా శుభ్రం చేసుకోండి. తద్వారా బ్యాక్టీరియా ఉండదు. దీనితో పాటు మీ దంతాలను క్రమం తప్పకుండా బ్రష్ చేసుకోండి. మౌత్ వాష్ వాడండి, తద్వారా మీ దంతాలు ఆరోగ్యంగా ఉంటాయి. దీనితో పాటు, ఎప్పటికప్పుడు దంతవైద్యునిచే చెక్ చేయించుకోవడం కూడా ముఖ్యం. బెల్లం అధికంగా తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థపై చెడు ప్రభావం చూపుతుంది. ఇది గ్యాస్, ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలను కలిగిస్తుంది. మీరు జీర్ణ సమస్యలను నివారించాలనుకుంటే బెల్లంను పరిమిత పరిమాణంలో తీసుకోండి. దానితో నీరు లేదా మజ్జిగ త్రాగండి. తద్వారా జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. దీనితో పాటు జీర్ణక్రియను మెరుగుపరచడంలో, గ్యాస్ సమస్యలను నివారించడంలో సహాయపడే ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోండి.

బెల్లం గర్భిణీ స్త్రీలకు కూడా హానికరం ఎందుకంటే ఇందులో అధిక మొత్తంలో ఇనుము ఉంటుంది. ఇది గర్భధారణ సమయంలో హాని కలిగిస్తుంది. ఇది తల్లి, బిడ్డ ఇద్దరిపైనా చెడు ప్రభావాన్ని చూపుతుంది. అందువల్ల గర్భిణీ స్త్రీలు బెల్లం తినే ముందు వైద్యుడిని సంప్రదించాలి. దీనితో పాటు వారు సమతుల్య ఆహారం తీసుకోవాలి. ఇందులో పండ్లు, కూరగాయలు తినడం కూడా ఉంటుంది. తద్వారా వారి ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది. బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

# జామపండ్లు ఆరోగ్యానికి మంచివే.. వీరికి మాత్రం విషంతో సమానం!

హెల్త్ న్యూస్ , 19 ఆగస్టు (క్రాంతి న్యూస్): ఉష్ణమండల ప్రాంతాల్లో జామ అధికంగా కనిపంచే చెట్టు. జామ తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. కానీ కొన్ని ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు దీనిని తినడం మేలు కంటే కీడే అధికం చేస్తుందని హెచ్చరిస్తున్నారు. ఇలాంటి వారు పొరబాటున జామ పండ్లు తింటే మలబద్ధకం, అలెర్జీలు కూడా వచ్చే ప్రమాదం ఉంది.

జామతో అసిడిటీ లేదా యాసిడ్ రిఫ్లక్స్ వస్తాయి. జామపండు కొద్దిగా ఆమ్ల లక్షణాలను కలిగి ఉంటుంది. కాబట్టి దీనిని అధికంగా తీసుకుంటే అసిడిటీ పెరుగుతుంది. అందుకే గుండెల్లో మంటతో బాధపడేవారు జామపండు తినకూడదు.


జామ గింజలను సరిగ్గా నమలకుండా తింటే, అవి జీర్ణం కావడం కష్టమవుతుంది. దీంతో మలబద్ధకం సమస్య మరింత తీవ్రమవుతుంది. ఇప్పటికే జీర్ణ సమస్యలు ఉన్నవారు జామ పండ్లు పరిమితంగా తీసుకోవడం మంచిది. విత్తనాలను తొలగించకుండా వీరు అస్సలు తినకూడదు.

జామకాయలో అధిక ఫైబర్ కంటెంట్ ఉబ్బరం, గ్యాస్, వికారం వంటి సమస్యలను కలిగిస్తుంది. దీనిని ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్ అంటారు. జామ గింజలు చిన్నవిగా ఉన్నా ఒక్కోసారి దీని విత్తనాలు ప్రేగులలో చిక్కుకుపోతాయి. ఇది డైవర్టికులిటిస్ రోగులకు ప్రమాదకరం.

జామపండు మీడియం గ్లైసెమిక్ పండు అయినప్పటికీ డయాబెటిస్ రోగులు దీనిని తీసుకునే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. కొంతమంది రోగులు తమ ఆహారంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో



ఇబ్బంది పడుతుంటారు. అలాంటి వారు ఈ పండు తీసుకోవడం పరిమితం లేదంటే పూర్తిగా మానేయడం మంచిది.





# కెప్టెన్‌గా సూర్య, వైస్ కెప్టెన్‌గా గిల్..

## ఆసియా కప్ జట్టును ప్రకటించిన బీసీసీఐ



స్పోర్ట్స్ న్యూస్ ,19 ఆగస్టు (క్రాంతి న్యూస్): ఆసియాకప్ లో ఆడే భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టనున్నాడు. సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ప్రారంభంకానున్న ఆ టోర్నీకి శుభమన్ గిల్ వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నాడు. మంగళవారం ముంబైలో సమావేశం అయిన బీసీసీఐ సెలెక్టర్ల బృందం భారత జట్టును ప్రకటించింది. మొత్తం 15 మంది ప్లేయర్ల బృందాన్ని వెల్లడించారు. అయ్యర్, జైస్వాల్‌కు చోటు దక్కలేదు.

భారత జట్టు..

సూర్యకుమార్ యాదవ్, గిల్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివం దూబే, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ, బుమ్రా, హర్షదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, సంజూ శాంసన్, హర్షిత్ రాణా, రింకూ సింగ్.

# కుక్క మాంసం తిన్నాడు

# అందుకే అలా మొరుగుతున్నాడు..



స్పోర్ట్స్ న్యూస్ ,19 ఆగస్టు (క్రాంతి న్యూస్): పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది గురించి భారత మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ ఒక సంచలన విషయాన్ని బయటపెట్టారు. 2006 టూర్‌లో పాకిస్థాన్‌కు వెళ్లినప్పుడు అఫ్రిదితో తనకు జరిగిన వాగ్వాదం గురించి పఠాన్ తాజాగా వివరించారు. ఈ విషయంపై పాకిస్థాన్ మాజీ స్పిన్నర్ దానిష్ కనేరియా కూడా స్పందిస్తూ, అఫ్రిదిపై తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. పఠాన్ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి.

ఇర్ఫాన్ పఠాన్ 'లల్లన్‌టాప్' యూట్యూబ్ ఛానెల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆనాటి సంఘటనను గుర్తు చేసుకున్నారు. "2006 టూర్ సమయంలో కరాచీ నుంచి లాహోర్‌కి ఫ్లైట్‌లో వెళ్తున్నాం. రెండు జట్ల ఆటగాళ్లు కూడా ఒకే ఫ్లైట్‌లో ఉన్నారు. అఫ్రిది వచ్చి నా నెత్తిపై చేయి వేసి, నా జుట్టు చిందరవందర చేశాడు. ఏరా అబ్బాయి, ఎలా ఉన్నావు? అని అడిగాడు. అతను ఎప్పుడు నా తండ్రి అయ్యాడు అని నేను మనసులో అనుకున్నాను. అతనో చిన్న పిల్లాడిలా ప్రవర్తించాడు. నేను అతనితో మాట్లాడ లేదు, కానీ అతను నా సీటు దగ్గరకు వచ్చి నన్ను విమర్శించడం మొదలుపెట్టాడు" అని పఠాన్ చెప్పారు.

అఫ్రిది ఇలా ప్రవర్తించడం చూసి పక్కనే ఉన్న పాకిస్తాన్ ఆల్ రౌండర్ అబ్దుల్ రజాక్‌ను ఇర్ఫాన్ పఠాన్ ఒక ప్రశ్న అడిగాడు. ఈ ప్రాంతంలో ఎలాంటి మాంసం దొరుకుతుంది? అని రజాక్‌ను పఠాన్ అడిగాడు. రజాక్ వివిధ జంతువుల మాంసం లభిస్తుందని చెప్పగానే, ఇర్ఫాన్ కుక్క మాంసం దొరుకుతుందా? అని అడిగాడు. ఇందుకు రజాక్ ఆశ్చర్యపోయి, ఏంటి ఇర్ఫాన్, అలా అంటావు? అని అడిగాడు. అప్పుడు పఠాన్ "అతను (అఫ్రిది) కుక్క మాంసం తిన్నాడు. అందుకే చాలాసేపటి నుంచి మొరుగుతున్నాడు" అని సమాధానం ఇచ్చాడు. ఈ సమాధానం విన్న తర్వాత అఫ్రిది ఏమీ మాట్లాడలేదని పఠాన్ చెప్పారు. "ఆ తర్వాత అతను ఏమైనా మాట్లాడితే, 'చూడండి, అతను ఇంకా మొరుగుతున్నాడు' అని నేను అనేవాడిని. అందుకే అతను ఆ ఫ్లైట్‌లో ఉన్నంత సేపు సైలెంట్‌గా ఉన్నాడు. నాతో వాదన పెట్టుకుంటే ఓడిపోతానని అతనికి అర్థమైంది. అందుకే అతను నాతో మళ్లీ మాట్లాడలేదు" అని పఠాన్ వివరించారు.

ఈ విషయంపై పాకిస్తాన్ మాజీ స్పిన్నర్ దానిష్ కనేరియా ట్విట్టర్‌లో స్పందిస్తూ ఇర్ఫాన్ పఠాన్‌కు మద్దతు ఇచ్చారు. "ఇర్ఫాన్ భాయ్, మీరు చెప్పింది అక్షరాలా నిజం. అతను ఎల్లప్పుడూ ఇతరుల కుటుంబం లేదా మతం గురించి వ్యక్తిగత దాడులకు దిగుతాడు" అని కనేరియా పేర్కొన్నారు.

# అసలేం అనుకుంటున్నారు?

## : రోహిత్, కోహ్లి, గిల్‌పై మాజీ క్రికెటర్ ఆగ్రహం





స్పోర్ట్స్ న్యూస్ ,19 ఆగస్టు (క్రాంతి న్యూస్): టీమిండియా స్టార్లు విరాట్ కోహ్లి , రోహిత్ శర్మ, శుబ్‌మన్ గిల్ తీరుపై భారత మాజీ క్రికెటర్ కర్సన్ ఘావ్రీ ఆగ్రహం వ్యక్తం చేశాడు. దిగ్గజ బ్యాటర్ సునిల్ గావస్కర్ కు కనీస మర్యాద ఇవ్వకుండా ఇష్టారీతిన వ్యాఖ్యలు చేయడం సరికాదని మండిపడ్డాడు. అనుభవం, నైపుణ్యం ఉన్న లెజెండ్ సలహాలు ఇస్తే.. వాటిని సానుకూల దృక్పథంతో స్వీకరించాలే తప్ప.. ప్రతి విమర్శలు చేస్తారా? అంటూ ఫైర్ అయ్యాడు.

పాతికేళ్లకు పైగా..

భారత దిగ్గజ క్రికెటర్లలో ఒకడిగా పేరొందిన సునిల్ గావస్కర్.. ఆ తర్వాత కామెంటేటర్‌గా అవతారమెత్తాడు. పాతికేళ్లకు పైగా తన వ్యాఖ్యానంతో ప్రేక్షకులను అలరిస్తూ.. మైదానంలో ఆటగాళ్లు చేసే తప్పులను విశ్లేషిస్తూ విమర్శలు చేస్తూంటాడు 'లిటిల్ మాస్టర్'. ఈ క్రమంలోనే విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, శుబ్‌మన్ గిల్ ఆట తీరును సందర్భానుసారం విమర్శిస్తూ కామెంట్లు చేశాడు.

కోహ్లి కౌంటర్.. రోహిత్ ఫిర్యాదు!

ముఖ్యంగా ఇటీవలి కాలంలో ఐపీఎల్‌లో కోహ్లి స్ట్రైక్ రేటును ప్రస్తావించడం.. ఆస్ట్రేలియాతో బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో టీమిండియా కెప్టెన్‌గా ఉన్న రోహిత్ శర్మపై గావస్కర్ చేసిన విమర్శలను వాళ్లు తేలికగా తీసుకోలేకపోయారు. తాను స్ట్రైక్‌రేటు గురించి కాకుండా .. జట్టు ప్రయోజనాల కోసమే ఆడతానని కోహ్లి స్పష్టం చేయగా.. గావస్కర్ కామెంట్రీపై రోహిత్ శర్మ ఏకంగా బీసీసీఐకి ఫిర్యాదు చేసినట్లు వార్తలు వచ్చాయి.

గిల్‌కు ఆయన అవసరం ఎంతగానో ఉంది

ఈ పరిణామాల నేపథ్యంలో గావస్కర్ సహచర ఆటగాడు కర్సన్ ఘావ్రీ.. నవతరం ఆటగాళ్ల తీరు సరిగ్గా లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశాడు. "గత 25 ఏళ్లకు పైగా గావస్కర్ కామెంట్రీ చేస్తున్నాడు. యువ ఆటగాళ్లకు ఆయన మాటలు విలువైన సలహాలు. కానీ.. మన ఆటగాళ్లలో కొందరు మాత్రం సలహాల కోసం గావస్కర్ వద్దకు వెళ్లనే వెళ్లరు.

విదేశీ ఆటగాళ్లు గావస్కర్ సలహాల కోసం వస్తుంటే.. మనోళ్లు మాత్రం ఆయనను పట్టించుకోరు. ఇప్పుడు భారత జట్టులో ఉన్న ప్రతీ ఆటగాడు కచ్చితంగా గావస్కర్ వద్దకు వెళ్లాలి. ముఖ్యంగా శుబ్‌మన్ గిల్‌కు ఆయన అవసరం ఎంతగానో ఉంది.

విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, శుబ్‌మన్ గిల్‌ల ఆటను గావస్కర్ విమర్శించాడని వార్తలు వస్తాయే తప్ప.. సలహాల కోసం వాళ్లు ఆయనను సంప్రదించినట్లు ఎక్కడా కనబడదు. ఏదేమైనా గావస్కర్ సలహాలు ఇస్తే దానిని స్వీకరించకపోవడం నాన్‌సెన్స్ అనే చెప్పాలి.

ఎవరైతే ఏంటి? అసలేం అనుకుంటున్నారు?

నువ్వు రోహిత్ శర్మ లేదంటే విరాట్ కోహ్లి అయితే ఏంటి?.. దిగ్గజాన్ని గౌరవించడం నేర్చుకోవాలి. గావస్కర్ ఏం చెప్పినా అది మీ మంచి కోసమే. అంతెందుకు రవిశాస్త్రి కూడా విమర్శలు చేస్తాడు. అయితే, గావస్కర్ తనదైన శైలిలో మంచీ, చెడూ విశ్లేషిస్తాడు" అని మాజీ పేసర్ కర్సన్ ఘావ్రీ విక్కీ లల్వాణీ పాడ్‌కాస్ట్‌లో పేర్కొన్నాడు.

# భారత చీఫ్‌కోచ్‌గా ధోనీ!



స్పోర్ట్స్ న్యూస్ ,19 ఆగస్టు (క్రాంతి న్యూస్): భారత క్రికెట్ జట్టు చీఫ్ కోచ్‌గా మహేంద్రసింగ్ ధోనీ అయితే బాగుంటుందని మాజీ క్రికెటర్ ఆకాశ్‌చోప్రా అభిప్రాయపడ్డాడు. ప్రస్తుత కోచ్ గౌతం గంభీర్ నేతృత్వంలో టీమ్‌ఇండియా మిశ్రమ ఫలితాలు సాధిస్తుందని, ధోనీ కోచ్ అయితే పరిస్థితిలో మార్పు రావచ్చని అన్నాడు. 2021 టీ20 ప్రపంచకప్‌లో టీమ్‌ఇండియాకు మెంటార్‌గా వ్యవహరించిన ధోనీ.. ఐపీఎల్‌లో చెన్నైకి సారథ్యం వహిస్తున్న కారణంగా కోచింగ్ బాధ్యతలకు దూరంగా ఉంటున్నాడని తెలిపాడు.

'టీమ్‌ఇండియాకు కోచ్‌గా పని చేసేందుకు అతను ఆసక్తితో ఉన్నట్లు అనుకోవడం లేదు. కోచింగ్ అనేది క్లిష్టమైనది. సంవత్సరంలో దాదాపు 10 నెలలు కుటుంబానికి దూరంగా గడపాల్సి ఉంటుంది. అందుకే చాలా మంది క్రికెటర్లు కోచింగ్ వైపు మొగ్గుచూపడం లేదు. దేశ క్రికెట్‌కు ఏమైనా చేయాలనుకుంటే ధోనీ కోచ్‌గా వస్తే బెటర్' అని అన్నాడు.

## యూనివర్సిటీ పేపర్ లీక్ - ఆగస్ట్ 22 విడుదల



తెలుగు సినీ పరిశ్రమలో విలక్షణ దర్శకుడు, నటుడు ఆర్. నారాయణ మూర్తి రూపొందించిన తాజా చిత్రం "యూనివర్సిటీ పేపర్ లీక్" ఆగస్ట్ 22న విడుదలకు సిద్ధమైంది. ఈ చిత్రం విద్యా వ్యవస్థలో పెరిగిపోయిన అవినీతి, పేపర్ లీకేజ్ వంటి కీలక సమస్యలను ఉదాత్తంగా ప్రతిబింబిస్తుంది.

ప్రముఖ హాస్య నటుడు పద్మశ్రీ బ్రహ్మానందం మాట్లాడుతూ "ఈ సినిమాలో అద్భుతమైన ఎమోషన్స్ ఉన్నాయి. తండ్రి–కొడుకు, తండ్రి–కూతురు మధ్య బంధం ఎంతో హృదయాన్ని తాకుతుంది. నారాయణ మూర్తి గారు గ్లామర్ కోసం కాదు, నిజాయితీ కోసం సినిమాలు తీయడం గొప్ప విషయం. పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు ఒకప్పుడు జ్ఞాన ఆలయాలైతే, ఇప్పుడి పరిస్థితిని ఈ చిత్రం ఆవిష్కరిస్తుంది. ఈ సినిమా ఊహల ప్రపంచం కాదు.. జీవితపు లోతుల నుండి వచ్చిన ఒక అద్దం."అని అన్నారు

నారాయణ మూర్తి మాట్లాడుతూ "బ్రహ్మానందం గారు వంటి మహానటుడి చేత మా సినిమా లోగో ఆవిష్కరించడమే నాకు గౌరవం. ఇన్ని ఏళ్లుగా ప్రజల కోసం సినిమా తీయడం నా బాధ్యతగా భావిస్తున్నాను. ఈ సినిమా నా కోసం కాదు – ప్రజల కోసం, విద్యార్థుల కోసం."అని అన్నారు

## అందుకే హాలీవుడ్ అవకాశాన్ని వదులుకొన్నా!



'ది రెవెనెంట్', 'బర్డ్ మ్యాన్' లాంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ హాలీవుడ్ దర్శకుడు అలెజాండ్రో గొంజాలెజ్ ఇనారిటుతో కలిసి పనిచేసే అవకాశం వచ్చిందని చెప్పారు మలయాళ నటుడు ఫహాద్ ఫాజిల్. అంతేకాదు ఆయనతో ఆ అవకాశాన్ని యాస కారణంగా తాను తిరస్కరించానని వెల్లడించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన దీనికి సంబంధించిన విషయాల్ని పంచుకున్నారు. "దర్శకుడు ఇనారిటు తన ప్రాజెక్ట్ కోసం నన్ను సంప్రదించారు. కానీ అది కార్యరూపం దాల్చలేదు. దానికి కారణం ఇంగ్లిషులో నేను డైలాగ్స్ చెప్పాల్సిన విధానం. ఆయన అనుకున్నట్లు భాషపై పట్టు రావాలంటే దాన్ని నేర్చుకోవడానికి నేను అమెరికాలో నాలుగు నెలలు ఉండాల్సి ఉంటుందని.. ఆ సమయంలో ఎటువంటి జీతం ఉండదని ఆయన అన్నారు. అందుకే నేను ఆ అవకాశాన్ని వదులుకున్నాను. నా జీవితంలో అన్నీ ఇక్కడే జరిగాయి. ఏవైనా కొత్త మార్పులు జరగాలన్నా ఆ మాయాజాలం కోసం వెతుకుతూ కేరళ వెలుపలకు వెళ్లాల్సిన అవసరం నాకు లేదు. కేవలం నా యాసని మార్చడం కోసం మాత్రమే అంతగా శ్రమించే ఉత్సాహం నాకు లేదు. మలయాళ చిత్రసీమ నాకు చాలా ఇచ్చింది"అంటూ మలయాళ చిత్రపరిశ్రమ పట్ల కృతజ్ఞతను వ్యక్తం చేశారు.

## సోషల్ మీడియా నుంచి బయటకు రండి

### : ఐశ్వర్యారాయ్



తన అందంతోనే కాదు.. తన మాటలతోనూ అందరినీ ఆకట్టుకుంటారు నటి ఐశ్వర్యారాయ్ . తాజాగా ఆమె సోషల్ మీడియా వినియోగం గురించి మాట్లాడారు. ఈవిషయంలో తనకు ఆందోళనగా ఉందన్నారు. గుర్తింపు కోసం ప్రజలంతా ఆరాటపడుతున్నారని అన్నారు. ఆమె మాటలకు నెటిజన్లు ఫిదా అవుతున్నారు.

సోషల్‌మీడియా వినియోగం పెరిగిందన్న ఐశ్వర్యా.. వాటిలో వచ్చే లైక్స్, కామెంట్స్ మన జీవితాలను నిర్ణయించలేవని తెలిపారు. "మన విలువను ఏదీ నిర్ణయించలేదు. సోషల్ మీడియాలో వచ్చే లైక్స్, కామెంట్స్, షేర్‌లు ఇవి మనలోని ఆత్మవిశ్వాసాన్ని బయట ప్రపంచానికి చూపవు. నిజమైన అందం మనలోనే ఉంటుంది. నా దృష్టిలో సోషల్ మీడియాకు, సామాజిక ఒత్తిడికి మధ్య పెద్ద తేడా లేదు. తల్లిగా నాకు ఈ విషయంలో ఆందోళన కలుగుతుంది. వయసుతో సంబంధం లేకుండా అందరూ దీనికి బానిసలు అవుతున్నారు. దాన్ని దాటి చూసినప్పుడే అసలైన ప్రపంచం కనిపిస్తుంది. ఆత్మగౌరవం కోసం సామాజిక మాధ్యమాల్లో వెతకొద్దు.. అది కచ్చితంగా అక్కడ దొరకదు" అని తెలిపారు. ఐశ్వర్యా కామెంట్స్‌పై ప్రశంసలు వస్తున్నాయి. ప్రస్తుతం యువతకు కావాల్సిన మెసేజ్ ఇదేనని అభిప్రాయపడుతున్నారు.

## సుహాస్ పుట్టినరోజు సందర్భంగా

## 'మండాడి' నుంచి ప్రత్యేక పోస్టర్ విడుదల




యంగ్ యాక్టర్ సుహాస్ పుట్టినరోజు సందర్భంగా ఆయన తాజా చిత్రం 'మండాడి' నుంచి ప్రత్యేక పోస్టర్ విడుదలైంది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ ఆర్ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ వారు తమ 16వ ప్రాజెక్ట్‌గా భారీంగా నిర్మిస్తున్నారు. 'సెల్ఫీ' ఫేమ్ మతిమారన్ పుగళేంది దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ దశలో ఉంది. స్పోర్ట్స్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ యాక్షన్ డ్రామాలో సుహాస్ తన కెరీర్‌లో తొలిసారి ప్రతినాయకుడిగా (విలన్ పాత్రలో) కనిపించనుండటం విశేషం. ఆయన పుట్టినరోజు సందర్భంగా విడుదలైన పోస్టర్‌లో సుహాస్ మాస్ లుక్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేపుతోంది. పాత్ర కోసం ఆయన పూర్తిగా లుక్ మార్చుకోవడం సినీ వర్గాల్లో చర్చనీయాంశమైంది. సూరి, మహిమా నంబియార్, సత్యరాజ్, రవీంద్ర విజయ్, అచ్యుత్ కుమార్ వంటి నటులు ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం మనుగడ, వ్యక్తిగత గుర్తింపు, మానవ స్ఫూర్తి వంటి భావోద్వేగాలతో కూడిన కథను అందించనుంది. ఈ చిత్రానికి సంగీతాన్ని జి.వి. ప్రకాష్ కుమార్ అందిస్తున్నారు. ఎస్.ఆర్. కతిర్ సినిమాటోగ్రఫీ నిర్వహించగా, యాక్షన్ సన్నివేశాల కోసం పీటర్ హెయిన్ పని చేస్తున్నారు. ఎడిటింగ్ బాధ్యతలు ప్రదీప్ ఇ. రాఘవ్, ప్రొడక్షన్ డిజైన్ డి.ఆర్.కె. కిరణ్, విజువల్ ఎఫెక్ట్స్ విభాగాన్ని ఆర్. హరిహర సుతాన్ నిర్వహిస్తున్నారు. చిత్రబృందం త్వరలో విడుదల తేదీని అధికారికంగా ప్రకటించనున్నట్లు సమాచారం.

## నంబర్ గేమ్ కొత్త సమస్య..

### కమల్ హాసన్ థగ్‌లైఫ్ ఫెయిల్యూర్‌పై శృతిహాసన్



తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ టైటిల్ రోల్ పోషించిన కూలీ సినిమాలో కీలక పాత్రలో నటించింది శృతిహాసన్. కూలీ బాక్సాఫీస్ వద్ద రికార్డులు,కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. అయితే ఈ భామ కూలీ ప్రమోషనల్ ఇంటర్వ్యూలో తన తండ్రి కమల్ హాసన్ గురించి చేసిన కామెంట్స్ ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తున్నాయి.

మణిరత్నం డైరెక్షన్‌లో కమల్ హాసన్ లీడ్ రోల్‌లో నటించిన థగ్‌లైఫ్ బాక్సాఫీస్ వద్ద ఊహించని విధంగా బోల్తా కొట్టిన విషయం తెలిసిందే. అయితే ఇంటర్వ్యూలో థగ్‌లైఫ్ ఫెయిల్యూర్ మీ తండ్రిపై ప్రభావం చూపుతుందా.? అని అడిగిన ప్రశ్నకు శృతిహాసన్ తనదైన శైలిలో స్పందించింది. పదేళ్ల క్రితం నంబర్స్ (అంకెలు) కు సంబంధించిన చర్చ జరుగలేదు. తన సొంత డబ్బంతా సినిమాకే ఖర్చు పెట్టే మనస్తత్వం నుండి నాన్నగారు వచ్చారు. జనాలు అంచనాలు వేసే నంబర్ గేమ్స్ ఆయనను ప్రభావితం చేయవంది శృతిహాసన్. అంతేకాదు ఇది (నంబర్ గేమ్) నవతరం ధనవంతుల సమస్య అని నేను అనుకుంటున్నానని చెప్పుకొచ్చింది.

కమల్ హాసన్ స్వభావం మీ మీద పడిందా అని అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. అవును ఆయన స్వభావం (నీడ) నాపై ఎప్పుడూ ఉంటుంది. కానీ దానిని ఎదుర్కొంటానా..? లేదా అది అక్కడే ఉందని తెలుసుకుని నా డైరెక్షన్‌లో నేను నడుస్తున్నానా..? అనేది తెలియాలి. అప్పా (నాన్న) నాలోని వెలుగును కప్పి ఉంచే నీడగా కంటే.. నా జీవితంలో నీడను సృష్టించే సూర్యుడిలా ఉంటారంది శృతిహాసన్. మొత్తానికి శృతిహాసన్ తన తండ్రి గురించి గొప్పగా చెప్పకనే చెబుతూ చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,

Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com